


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 25-08-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 42 సంచిక : 301 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# నేలరాలిన అరుణ్ తార

## న్యాయవాదిగా.. రాజకీయ వేత్తగా.. కేబినెట్ మంత్రిగా.. హైప్రొఫైల్ లాయర్‌గా.. దేశానికి అత్యున్నత సేవలు



న్యూదిల్లీ: భాజపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అరుణ్‌జైట్లీ (66) తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా మూత్రపిండాలు, అంతుబట్టని క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆయన దిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం 12.07 గంటలకు కన్నుమూశారు. కొద్దిరోజులుగా వెంటిలేటర్‌పై ఉన్న ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించడంతో తుది శ్వాస విడిచారు. 2014 మే నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్న జైట్లీ.. మోదీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిగా పని చేశారు. 2017లో అప్పటి రక్షణ మంత్రి మనోహర్ పారికర్ గోవా ముఖ్యమంత్రిగా వెళ్లడంతో ఆ శాఖ బాధ్యతలు నిర్వర్తించారు. 2016లో సమాచార ప్రసారశాఖ అదనపు బాధ్యతలు నిర్వర్తించారు.

ఈ ఏడాది కేంద్రంలో మళ్లీ భాజపా విజయ ఢంకా మోగించినా, ఆరోగ్య పరిస్థితి కారణంగా కేంద్ర మంత్రివర్గంలో ఆయన చేరలేదు. అమెరికా వెళ్లి చికిత్స తీసుకున్న అనంతరం ఆయన కొత్త ప్రభుత్వంలో బాధ్యతలు తీసుకొనేందుకు నిరాకరించారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతూనే ఇంటికే పరిమితమయ్యారు. అయితే, ఇటీవల జైట్లీ ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను ఈ నెల 9న హుటాహుటిన ఎయిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం తుది శ్వాసవిడిచారు. ఆగస్టు 10వ తేదీ నుంచి ఆయన ఆరోగ్య పరిస్థితిపై హెల్త్ బులెటెన్ విడుదల చేయని వైద్యులు శనివారం మధ్యాహ్నం ఆయన మృతిచెందినట్టు ఓ ప్రకటన విడుదల చేశారు. అరుణ్ జైట్లీకి భార్య సంగీత, కుమార్తె సొనాలి జైట్లీభక్షి, కుమారుడు రోహన్ జైట్లీ ఉన్నారు.

### దిల్లీలో విద్యాభ్యాసం

అరుణ్‌జైట్లీ విద్యాభ్యాసం తరువాయి 2లో..

## మంచి స్నేహితుడిని కోల్పోయా



భాజపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అరుణ్ జైట్లీ మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం యూఏఈ పర్యటనలో ఉన్న మోదీ.. జైట్లీ మరణవార్త తెలియగానే ఆయన కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని తరువాయి 2లో..

## నాకు వ్యక్తిగత నష్టం



బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీమంత్రి అరుణ్ జైట్లీ మృతిపట్ల ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం చెన్నై పర్యటనలో ఉన్న ఆయన... జైట్లీ మరణవార్త వినగానే హుటాహుటీన ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైట్లీ లేని లోటు తరువాయి 2లో..

## సోనియాగాంధీ సంతాపం



బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మృతి పట్ల కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రగాఢ సంతాపం తెలిపారు. జైట్లీ పార్లమెంటు సభ్యుడిగా, మంత్రిగా ప్రజాజీవితంలో సుదీర్ఘ ఇన్నింగ్స్ సాగించారని, ఆయన చేసిన ప్రజాసేవలు చిరకాలం గుర్తుండిపోతాయని తరువాయి 2లో..

# ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో భరోసా కల్పించాలి
- గిరిజన ప్రాంత రోగులకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి
- ముఖ్యమంత్రి దృష్టికి కె.జి.హెచ్. సమస్యలు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని)



విశాఖ సిటీః రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌గా మార్చడమే రాష్ట్ర ముఖ్యమంత్రి ధ్యేయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖా మంత్రి ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) పేర్కొన్నారు.

శనివారం పలు శాఖల మంత్రులు, ప్రజాప్రతినిధులు కలిసి కె.జి.హెచ్.లోని కార్డియాలజి, ప్రసూతి వార్డులు, రేడియాలజి, పిల్లలు వార్డు, రాజేంద్ర ప్రసాద్ వార్డు, ఎ.ఎం.సి. వార్డులు సందర్శించిన అనంతరం వైద్యులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం చేస్తున్న వైద్య సేవలు మరింత మెరుగ్గా సేవలందించాలన్నారు. హాస్పిటల్‌లో ఎప్పటి నుండో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ముఖ్యమంత్రి వైద్య శాఖకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు చెప్పారు. వార్డుల్లో పర్యటించినపుడు చాలా సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వార్డుల్లో ఉన్న పేషెంట్ల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వానికి తరువాయి 4లో..

### గిరిజన రోగులపట్ల డాక్టర్లు
## కుటుంబ సభ్యుల్లా స్పందించాలి



రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పాముల పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ కె.జి.హెచ్.కు వచ్చే గిరిజన రోగులపట్ల డాక్టర్లు తమ కుటుంబ సభ్యుల్లా స్పందించాలన్నారు. ఎంఆర్ఐ స్కాన్‌పై రోజుల తరబడి పేషెంట్లను తిప్పకుండా తక్షణమే స్కాన్ చేసి రిపోర్టులు అందించాలని పేర్కొన్నారు. తరువాయి 4లో..

# సీఎంల దిగ్భ్రాంతి



అమరావతి : భాజపా సీనియర్ నేత అరుణ్‌జైట్లీ (66) మృతి పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. జైట్లీ తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో దేశం కోసం ఎంతో సేవ చేశారని ఏపీ ముఖ్యమంత్రి జగన్ కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు ట్విటర్‌లో పేర్కొన్నారు. జైట్లీ మృతిపట్ల తెలంగాణ సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. జైట్లీ ఆత్మకు శాంతి చేకూరాలని భవగంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# రాజధానిని తరలించకూడదు



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఎట్టి పరిస్థితుల్లోనూ అమరావతి నుంచి తరలించకూడదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రజల్ని గందరగోళానికి గురి చేసే విధంగా రాజధాని విషయంలో మంత్రులు చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. గత ప్రభుత్వ నిర్ణయాన్ని మరింత మెరుగ్గా ఈ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. రాజధాని సమస్య ఒక ప్రాంతానిది కాదని, రాష్ట్రమంతటిదని చెప్పారు. ప్రభుత్వం మారిన ప్రతిసారీ రాజధానిని మార్చుకుంటూ పోతే వ్యవస్థలపై నమ్మకం పోతుందని మండిపడ్డారు. హైదరాబాద్ జనసేన కార్యాలయంలో పవన్‌తో రాజధాని ప్రాంత రైతుల బృందం శనివారం కలిసింది. రాజధాని పట్ల వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఈ సందర్భంగా వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై పవన్ స్పందిస్తూ.. రైతుల ఆవేదన అర్థం చేసుకున్నానని, వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 30, 31 తేదీల్లో రాజధాని ప్రాంతంలో పర్యటిస్తానని చెప్పారు. ఇప్పటికే చేపట్టిన పనులు, నిలిచిన ప్రాజెక్టులను పరిశీలిస్తానని పవన్ వెల్లడించారు.

# ఆర్డర్ ఆఫ్ జాయెద్

## ప్రధానికి అత్యున్నత పురస్కారం అందజేసిన యూఏఈ



న్యూఢిల్లీః యూఏఈ పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీని ఆ దేశం అత్యున్నత పౌరపురస్కారంతో సత్కరించింది. ఏప్రిల్‌లో యూఏఈ మోదీకి ఆర్డర్ ఆఫ్ జాయెద్‌ను ప్రకటించగా.. తాజాగా ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేసింది. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి మోదీ చేసిన కృషికి గుర్తుగా యూఏఈ ఈ అవార్డును అందజేసింది. గతంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, క్వీన్ ఎలిజబెత్ 2, చైనా అధ్యక్షుడు జిన్ జిన్‌పింగ్ లాంటి నేతలకు అరబ్ దేశం ఈ పురస్కారాన్ని అందజేసింది.

అరబ్ ఎమిరేట్స్ వ్యవస్థాపకుడు షేక్ జాయెద్ బిన్ సుల్తాన్ అల్ నహ్యాన్ పేరిట ఈ పురస్కారాన్ని అందజేస్తున్నారు. షేక్ జాయెద్ శత జయంతి వేడుకలు జరుపుకొంటున్న ఏడాదే మోదీ ఈ పురస్కారాన్ని అందుకోవడం విశేషం.

యూఏఈ, భారత్ మైత్రికి చారిత్రక ప్రాధాన్యం ఉంది. ఇరు దేశాల మధ్య వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యం 60 బిలియన్ డాలర్లకు పైమాటే. భారత్‌కి యూఏఈ మూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. భారత్ భారీగా క్రూడ్ ఆయిల్‌ను ఈ దేశం నుంచి దిగుమతి చేసుకుంటోంది. యూఏఈలో 33 లక్షల మందికిపైగా భారతీయులు పని చేస్తున్నారు. మహాత్మా గాంధీ 150వ జయంతిని పురస్కరించుకొని భారత్, యూఏఈ సంయుక్తంగా తరువాయి 2లో..

# నీటి లెక్కలపై అసత్యప్రచారం తగదు

## లెక్కలన్నీ పక్కాగా ఉన్నాయి

## నీటిపారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్



అమరావతి : నీటి విడుదలపై తెదేపా నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. అబద్ధాలతో ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 3 నుంచి ప్రాజెక్టుల నీటి లెక్కలన్నీ పక్కాగా ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు. శ్రీశైలం నిండిన తర్వాతే పోతిరెడ్డిపాడు నుంచి నీళ్లు తరలించగలమన్నారు. వచ్చిన నీళ్లు వచ్చినట్లుగా దిగువకు వదిలేస్తే రాయలసీమకు నీరు ఎలా ఇవ్వగలమని ప్రశ్నించారు. ఈ నెల 9న శ్రీశైలం గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేశామన్నారు. పులిచింతల నీరు రాకముందే ప్రకాశం బ్యారేజీ నుంచి నీటిని విడుదల చేసినట్లు ఆయన చెప్పారు. సామర్థ్యం మేరకే ప్రాజెక్టుల్లో నీరు నిల్వ చేస్తారని, ఈ విషయంలో అసత్య ప్రచారాలు తగవని హితవు పలికారు.

# నేడు జైట్లీ అంత్యక్రియలు

దిల్లీ: అనారోగ్యంతో కన్నుమూసిన భాజపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అరుణ్ జైట్లీ అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం జరగనున్నాయి.

ఈ మేరకు భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడు జేపీ నడ్డా వెల్లడించారు. రాజకీయ నాయకులు, ప్రజల సందర్శనార్థం ఆయన పార్థివ దేహాన్ని నేటి ఉదయం 10 గంటలకు భాజపా ప్రధాన కార్యాలయంలో ఉంచనున్నారు. మధ్యాహ్నం తర్వాత నిగమ్‌బోధ్ ఘాట్‌లో జైట్లీ అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు జేపీ నడ్డా తెలిపారు.



# బోన్ మేరా ట్రాన్స్‌ప్లాంటేషన్



విశాఖపట్నం : ఆరిలోవ హెల్త్ సిటిలో మహాత్మాగాంధి కేన్సర్ ఆస్పత్రి శాఖ రాష్ట్రంలో మొదటిసారిగా బోన్ మేరా ట్రాన్స్ప్లాంటేషన్ యూనిట్ ప్రారంభించి రోగికి విజయవంతంగా చికిత్స అందించింది. ఈ సందర్భంగా ఆస్పత్రి ఏం.డి డాక్టర్ వి. మురళి కృష్ణ ఆరిలోవ మహాత్మా గాంధీ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ అరుదైన వైద్యం కోసం ఇప్పటి వరకు కాన్సర్ రోగులు ముంబాయి, డిల్లి ,రాయివెళ్ళురు వెళ్ళవలసి వచ్చేదని ,ఇప్పుడు ఆరిలోవ హెల్త్ సిటి లో యూనిక్యూ అయదవ అంతస్తు లో తమ ఆస్పత్రిలో లభ్యమవుతుంది న్నారు. డాక్టర్ బెండి చంద్రశేఖర్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు చెందిన 13 ఏళ్ళ బాలిక ఎప్లాస్టిక్ అనిమా వ్యాధికి గుర్రై హిమోగ్లోబిన్ , ప్లేట్ లెట్స్ ,తెల్ల రక్తకణాలు స్థాయిలు గణనీయంగా తగ్గిపోయి ప్రాణపాయ స్థితికి చేరుకుందన్నారు.

ఈ బాలికకు ఆమె సోదరి నుంచి సేకరించిన స్టెమ్ సెల్స్ బోన్ మేరో ట్రన్మంటేషన్ పద్ధతి ద్వారా బదిలీ చేసి కాపాడామన్నారు. ఆరోగ్య శ్రీ ఫరిధిలో ఈ చికిత్స లేదని , ప్రభుత్వ ఈ వ్యాదిని జాబితాలో చేర్చే అవకాశం వుందని వ్యక్తం చేశారు.

## క్యూవన్ ఆస్పత్రిలో ప్రత్యేక న్యూరో సెంటర్ ప్రారంభం



విశాఖపట్నం : ఆరి లోవ క్యూవన్ ఆస్పత్రిలో శని వారం న్యూరో రీహెబ్ సెంటర్ ను క్యూవన్ అధినేత డాక్టర్ టి. రమణమూర్తి ప్రారంభించారు. బ్రెన్ స్టోక్ వల్ల అధిక ప్రాణ నష్టం, అంగ వైకల్యం వంటివి ఇటీవల అధి కంగా ఉత్పన్నమవుతున్నాయని, వాటిని తగ్గించడానికి క్యూవన్‌లో న్యూరో ఐసియు మరియు రీహెబ్ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. నిష్ణాతులైన న్యూరో వైద్యబృందం ఈ కేంద్రంలో వైద్య సేవలు అందిస్తారన్నారు.

స్ట్రోక్ వచ్చిన ఆరు గంటలు వ్యవధిలో రోగిని ఆస్పత్రి తెస్తే చాలా వరకు ప్రమాదం నుంచి కాపాడి సాధారణ స్థితికి తేడానికి అవకాశం వుంటుందన్నారు.

డాక్టర్ బి.సునీల్ కుమార్ ఇతర వైద్య బృందం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ధ్యేయం



మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. హాస్పిటల్ లో ఉన్న శిధిలమైన భవనాల విషయంను, హాస్పిటల్ లో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెల్లనున్నట్లు చెప్పారు. ఎం.సి.హెచ్. వార్డు ను పరిశీలించడమైనదని, ప్రస్తుతం 600 పడకలు ఉన్నవని, మరిన్ని పెంచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతం నుండి వచ్చిన పేషెంట్లకు సరియైన సమయంలో స్పందించాలని, మానవతా దృక్పధంతో పేషెంట్లకు సేవలు అందించాలని చెప్పారు. గిరిజనులకు ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి వారికి తక్షణ వైద్యసేవలు అందించాలని, నగరాలు, పట్టణాలకే వైద్య సేవలు కాకుండా మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. ఆంబులెన్స్‌లకు అవసరమైన డ్రైవర్లను ఔట్ సోర్సింగ్ పై పెట్టుకోవాలన్నారు. స్కానింగ్, ఎంఆర్ఐ లపై రోజుల కొద్దీ మరమ్మత్తులు పేరు చెప్పి కాలం గడపొద్దని, మరమ్మత్తులు వస్తే తక్షణమే చేయించి ప్రజలకు సేవలు అందించాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. సమస్యలు పునరావృతం కాకుండా, రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలు రాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని చెప్పారు. మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకోవడమైనదని, సి.ఎస్.ఆర్. భవనం నిర్మాణం పూర్తి చేయడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. వైద్య విద్యార్థులకు వసతి, ప్రసూతి వార్డు అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. కె.జి.హెచ్. లో ఉన్న సమస్యలకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు రాష్ట్ర పురపాలిక, పరిపాలన మరియు పట్టణ అభివృద్ధి శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర రహదారులు మరియు భవనముల శాఖా మంత్రి ధర్మాన కృష్ణదాసు, విఎంఆర్డిఎ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాసరావు, జిల్లాకు సంబంధించిన పార్లమెంటు సభ్యులు బి. మాధవి, బి.వి. సత్యవతి, ఎంవివి సత్యనారాయణ, కలెక్టర్ వి. వినయ్ చంద్, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, కరణం ధర్మశ్రీ, గొల్ల బాబూరావు, పెట్ల ఉమాశంకర్ గణేష్, అదీప్ రాజు, గుడివాడ అమర్ నాథ్, భాగ్యలక్ష్మి, శెట్టి పల్గుణ, శ్రీకాకుళం జిల్లా రాజాం శాసన సభ నియోజక వర్గం శాసన సభ్యులు కంబాల జోగులు, డి.ఎం.ఇ. డా. కె. బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మాజీమంత్రి అరుణ్‌జెట్లీ మృతి భాజపాకు తీరని లోటు



గాజువాక: మాజీ కేంద్రమంత్రివర్యులు అరుణ్‌జెట్లీ అకాలమృతి భాజపాకు తీరని లోటని రాష్ట్ర భాజపా కార్యనిర్వాహక సభ్యులు పాలిమేరశ్రీనివాసరావు ఆవేదనలను వ్యక్తం చేసారు. శనివారం అరుణ్‌జెట్లీ అకాల మృతి సంధర్భంగా జింక్ఆంజినేయస్వామి ఆలయం సమీపంలో అరుణ్ జెట్లీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘంగా నివాళులు అర్పించారు. నిస్వార్ధ సేవకుడు, దేశఅభివృద్ధికోసం, పార్టీకోసం ఆయన చేసిన సేవలు మరువలేమని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత భాజపా నాయకులు పంచదార్ల అప్పలరాజు, కె.గురుమూర్తి, విజయబాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను పూజించాలి: డిడి ఫ్రాన్సిస్

కాకినాడ: పర్యావరణ హితం కొరకు ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని సమాచారశాఖ ఉప సంచాలకులు ఎం.ఫ్రాన్సిస్ సూచించారు. ఏకో ఫ్రెండ్లీ గణేశా కార్యక్రమంలో భాగంగా పలు కళా శాల విద్యార్థులు చేపట్టిన అవగాహనా ర్యాలీని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్లాస్టర్ ఆఫ్ ఫారీస్ తో చేసిన విగ్రహాలు త్వరగా నీటిలో కరగవని తద్వారా అనేక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. నీటిలో త్వరితంగా కరిగే మట్టివినాయక విగ్రహాలు పూజించాలన్నారు. ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు చేట్టిన విద్యార్ధులు అభినందనీయులన్నారు.అనంతరం ర్యాలీ భానుగుడి జంక్షన్ నుండి నాగమల్లి తోట వరకు జరిగింది. ఈకార్యక్రమంలో టచ్ కంపెనీ ఈవెంట్ ప్రతినిధులు విజయ్‌పాల్, ఉషారాణి, మాధవ,కళ్యాణ్, వైఎస్సార్ స్టూడెంట్ సెక్రటరీ పృధ్వీ,ప్రదీప్,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులను నివారించవచ్చు

సింథియా: ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని,తద్వారా వ్యాధులను నివారించవచ్చునని కోరమండల్ పెర్టైలైజర్ సంస్థ బయాలజిస్టు కె. పైడిరాజు స్పష్టం చేసారు. శనివారం సంస్థ ఆవరణలో డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవీయంసీ, కోరమండల్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ అసంఘటిత కార్మికులకు వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కె. పైడిరాజు పాల్గొని మాట్లాడుతూ నీటి నిల్వలను ఎప్పటికప్పుడు చూసుకోవాలని, వాడి పడేసిన టైర్లు, పాడైన పూలకుండీలు, మూతలు లేని సీసాలు ఉంచరాదని అన్నారు. పూల కుండీల క్రింద ప్లేటులు పెట్టరాదని అన్నారు. ఇవి పాటించకపోతే దోమలు పుడతాయని, దోమకాటువలన అనేక రోగాలు వస్తాయని హెచ్చరించారు. జ్వరం వచ్చినవెంటనే డాక్టరును సంప్రదించి మెరుగైన వైద్యాన్ని చేయించుకోవాలని ఎటువంటి అలసత్వం చేయరాదని హెచ్చరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన



జీవనాన్ని పొందాలని సూచించారు. అనంతరం దోమలు ఎలా ఉత్పత్తి అవుతాయో ప్రయోగాల ద్వారా జీవీయంసీ సిబ్బంది చూపించారు.

ఈ కార్యక్రమంలో కోరమండల్ ఛీఫ్‌మెడికల్ ఆఫీసర్ హెమంత్, పిఆర్ఓ శ్రీకాంత్, జోన్-4మలేరియా ఇన్‌స్పెక్టర్ మూర్తి, సూపర్‌వైజర్స్ నూనెల శ్రీనివాస్, డి.శ్రీనివాస్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రోగులపట్ల డాక్టర్లు కుటుంబ సభ్యుల్లా స్పందించాలి

ఐటిడిఎలకు కొత్తగా 3 వాహనాలను ప్రభుత్వం సరఫరా చేయనున్నట్లు చెప్పారు. గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కె.జి.హెచ్. స్టాఫ్ కు వసతి సమస్యగా ఉందని, తక్షణమే బడ్జెట్ నుండి ఉత్తరాంధ్రకు ఉపయోడపడే కె.జి.హెచ్.కు నిధులు విడుదలకు ప్రధమ ప్రాధాన్యత కల్పించాలన్నారు. కె.జి.హెచ్. ఉత్తరాంధ్రకే కాకుండాల చత్తీస్ ఘడ్, ఒడిష్షా, తదితర రాష్ట్రాల ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు. విమ్స్ కు ప్రాధాన్యత కల్పించాలని, అమరావతి తర్వాత విశాఖపట్నానికే ప్రాధాన్యత కల్పించాలని చెప్పారు.

## నేల రాలిన అరుణ్ తార

1960-1969 మధ్య సెయింట్ జేవియర్స్ పాఠశాల (దిల్లీ)లో సాగింది. 1973లో కామర్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు. 1974లో విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1977లో దిల్లీ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పుచ్చుకున్నారు. ఇదే సమయంలో ఏబీవీపీ ఉద్యమకారుడిగా పనిచేశారు. 1982 మే 24న సంగీత డోగ్రీని పెళ్లి చేసుకున్నారు. కుమారుడు రోహన్, కుమార్తె సోనాలి అంటే ఆయనకు ఎంతో ఇష్టం.

***న్యాయవాదిగా.. రాజకీయ వేత్తగా..***

న్యాయ విద్య పూర్తయ్యాక 1977 నుంచి జైట్లీ సుప్రీంకోర్టు, కొన్ని హైకోర్టుల్లో లా ప్రాక్టీస్ చేశారు. 1989లో అదనపు సొలిసిటర్ జనరల్‌గా ఎంపికయ్యారు. 1990లో దిల్లీ హైకోర్టులో సీనియర్ అడ్వకేట్ హోదా లభించింది. 1991 నుంచి భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఉన్నారు. 1998లో ఐక్యరాజ్య సమితి సాధారణ సభకు భారత ప్రతినిధిగా వెళ్లారు. 1999 అక్టోబరు 13న వాజ్‌పేయి ప్రభుత్వంలో సమాచార ప్రసారశాఖ సహాయ మంత్రిగా (స్వతంత్ర హోదా) పనిచేశారు. 2000 జులై 23న సామాజిక, న్యాయశాఖ సహాయ మంత్రిగా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. అదే ఏడాది నవంబరులో జైట్లీకి కేబినెట్ హోదా దక్కింది. 2009 జూన్ 3న రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు. దిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు.

***రాజ్యసభకు ఎంపికై..***

నరేంద్ర మోదీ హవా కొనసాగినప్పటికీ 2014 సార్వత్రిక ఎన్నికల్లో జైట్లీ లోక్‌సభకు పోటీచేసి ఓటమి పాలయ్యారు. అయితే అదే ఏడాది మేలో రాజ్యసభకు ఎంపికయ్యారు. మోదీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిగా పని చేశారు. 2016లో సమాచార ప్రసారశాఖ అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. 2017లో అప్పటి రక్షణ మంత్రి మనోహర్ పారికర్ గోవా ముఖ్యమంత్రిగా వెళ్లడంతో ఆ బాధ్యతలు చేపట్టారు.

***అత్యాయిక స్థితిలో..***

ఇందిరా గాంధీ దేశంలో అత్యయిక స్థితి విధించినప్పుడు (1975-77) అరుణ్ జైట్లీని ముందస్తుగా అరెస్టు చేశారు. అంబాలా జైల్లో ఉంచారు. ఆ తర్వాత తిహార్ జైలుకు తరలించారు. అక్కడ 19 నెలలు ఉన్నారు. అక్కడే ఆయనకు జీవితం అంటే ఏంటో తెలిసింది. వేర్వేరు నేపథ్యాలు ఉన్న వారితో పరిచయం ఏర్పడింది. ఇతరులతో కలిసి ఎలా పనిచేయాలో తెలుసుకున్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జైట్లీ తన గళాన్ని బలంగా వినిపించారు. 1975, జూన్ 26న అరెస్టు నుంచి తప్పించుకున్నారు.

***నేలరాలిన భాజపా తార..!***

అమృత్‌సర్ నుంచి అరుణ్ జైట్లీ పోటీ చేస్తున్నారనే విషయం తెలియగానే ఆ నియోజకవర్గంలో దాదాపు 40 భాజపా కార్యాలయాలు స్వచ్ఛందంగా తెరుచుకున్నాయి. అవన్నీ ఆయన బంధువులు, మిత్రులు నివసించే ఇళ్లే. వారంతా జైట్లీ గెలుపు తమ సొంత పని అయినట్లు అహోరాత్రులు కష్టపడ్డారు. ఇక్కడ ఇంకో ఆసక్తికరమైన అంశం ఉంది.. జైట్లీ కోసం ప్రచారానికి వచ్చిన డాక్టర్లు, ఇంజినీర్లలో అత్యధికులు ఆయన మీద ప్రేమతో వచ్చినవారే. వారంతా ఆయన చలువతోనే విద్యాభ్యాసం పూర్తి చేసి మంచి జీవితంలో స్థిరపడ్డారు. అరుణ్ జైట్లీలో పైకి కనిపించే గాంభీర్యం మాటున ఒక మంచి మనసు దాగి ఉంది. మనసున్న మారాజుగా జైట్లీని సన్నిహితులు అభివర్ణిస్తుంటారు.

***తన ఇల్లే సిబ్బంది పిల్లల పెళ్లిళ్లకు వేదిక..!***

దిల్లీలోని అత్యంత ప్రముఖ న్యాయవాదుల్లో జైట్లీ కూడా ఒకరు. పన్ను చట్టాలు, ఆర్థిక వ్యవహారాలు ఆయనకు కొట్టిన పిండి. కోర్టులో ప్రత్యర్థులకు చుక్కలు చూపించేవారని పేరు. కానీ, తన గుమాస్తాల విషయంలో మాత్రం జైట్లీ ఎంతో ఉదారంగా ఉండేవారు. ప్రతి కేసులోను ప్లీడర్ గుమాస్తాలకు ఇచ్చే ఖర్చులను నేరుగా వారికే ఇప్పించేవారు. దీంతో పాటు వారి సిబ్బంది పిల్లల చదువులకు అవసరమైనప్పుడల్లా ఆర్థిక సాయం చేసేవారు. సిబ్బంది పిల్లల పెళ్లిళ్లకు దిల్లీలోని ఇంటిని వేదికగా చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఆ అభిమానంతోనే జైట్లీ అమృత్‌సర్ బరిలోకి దిగగానే వారంతా తమ సొంతపనైనట్లు రెక్కలు కట్టుకొని అక్కడ వాలారు.

***లాహోర్ నుంచి అమృత్‌సర్‌కు..***

అరుణ్ జైట్లీ 1952లో మహారాజ్ కిషన్ జైట్లీ, రతన్ ప్రభ దంపతులకు దిల్లీలో జన్మించారు. తండ్రి కిషన్ స్వస్థలం ప్రస్తుత పాకిస్థాన్‌లోని లాహోర్. ఆయన అక్కడ పేరు ప్రఖ్యాతులు కలిగిన న్యాయవాది. తల్లి రతన్ ప్రభుది పంజాబ్‌లోని అమృత్‌సర్. దేశవిభజన సమయంలో కిషన్ జైట్లీ దిల్లీకి నారాయణ్ విహార్‌కు వచ్చి ప్రాక్టీస్ ప్రారంభించారు. అక్కడే అరుణ్‌జైట్లీ జన్మించారు. జైట్లీ విద్యాభ్యాసం మొత్తం మంచి పేరున్న విద్యాలయాల్లోనే జరిగింది. సెయింట్ జేవియర్ స్కూల్, శ్రీరామ్ కామర్స్ కాలేజ్, లా విద్యాభ్యాసం దిల్లీ యూనివర్సిటీల్లో చదివారు.

***మోదీకి బలమైన మద్దతుదారు..***

అరుణ్ జైట్లీ నేటి ప్రధాని నరేంద్ర మోదీకి బలమైన మద్దతుదారుగా నిలిచారు. ప్రధాని అభ్యర్థిత్వంపై పార్టీ సీనియర్ నాయకులు పెదవి విరిచినా మోదీకి మద్దతు ఇచ్చారు. అంతేకాదు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఎంపిక కూడా జైట్లీ మద్దతుతోనే జరిగింది. అప్పట్లో ఉమాభారతి వ్యతిరేకించినా.. ఆయన చౌహాన్‌కే ఓటు వేశారు. ఆ తర్వాత చౌహాన్ మధ్యప్రదేశ్‌లో మూడుసార్లు భాజపాను నిలబెట్టారు. ఇక నోట్ల రద్దు, జీఎస్టీ, దివాలా చట్టానికి కోరలు తొడగడంలో జైట్లీ కీలక పాత్రను పోషించారు.

## మంచి స్నేహితుడిని కోల్పోయా

గుర్తు చేసుకున్నారు. ఓ మంచి స్నేహితుడిని కోల్పోయానంటూ ఆవేదన చెందారు. అరుణ్ జైట్లీ రాజకీయ దిగ్గజం. అత్యున్నత మేధో సంపత్తి గల వ్యక్తి. దేశం కోసం నిరంతరం సేవ చేసిన నేత. సమాజంలోని అన్ని రంగాల ప్రజలకు ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచారు. భారత రాజ్యాంగం, చరిత్ర, ప్రజా విధానాలు, పాలనా వ్యవహారాలపై సునిశిత విజ్ఞానం ఆయన సొంతం. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయన ఎన్నో మంత్రిత్వ బాధ్యతలు చేపట్టారు. అలా దేశ ఆర్థిక వృద్ధి, రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేసేందుకు సహకారం అందించారు. భాజపాకు, జైట్లీకి విడదీయరాని అనుబంధం ఉంది. విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుంచే దేశం కోసం పాటుపడ్డారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు ఎంతో శ్రమించారు. ఆయన మృతి విచారకరం. ఓ మంచి స్నేహితుడిని కోల్పోయా అని మోదీ సంతాపం తెలిపారు. జైట్లీ మరణవార్త తెలియగానే ఆయన భార్య సంగీత, కుమారుడు రోషన్‌తో మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఈ కారణంగా విదేశీ పర్యటనను అర్ధంతరంగా ముగించొద్దని జైట్లీ కుటుంబసభ్యులు మోదీని కోరినట్లు తెలిసింది.

## నాకు వ్యక్తిగత నష్టం

దేశానికి తీర్చలేనిది. నాకు అత్యంత సన్నిహితుడు. ఆయన లేని లోటు నాకు వ్యక్తిగత నష్టం. అనేక పార్టీల మధ్య ఏకాభిప్రాయం తీసుకురావడంలో జైట్లీ సిద్ధహస్తుడు. జీఎస్టీ లాంటి సంస్కరణలు విజయవంతంగా అమలు చేయడంలో ఆయన కృషి ఎంతో ఉంది. అత్యుత్తమ పార్లమెంటేరియన్‌గా అవార్డు అందుకున్నారు. నీతి నిజాయితీ, విలువలకు కట్టుబడి రాజకీయ జీవితాన్ని కొనసాగించారు అని వెంకయ్య ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

మరోవైపు జైట్లీ మరణంతో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ, ఇతర ముఖ్య నాయకులు తిరుపతిలోని పలు కార్యక్రమాలు రద్దు చేసుకున్నారు.

## సోనియాగాంధీ సంతాపం

అన్నారు. జైట్లీ కుటుంబసభ్యులకు ఓ ప్రకటనలో ప్రగాఢ సానుభూతి తెలిపారు. జైట్లీ మృతికి పార్టీలకు అతీతంగా సంతాపాలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్ పర్యటనలో ఉన్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తన పర్యటనను కుదించుకుని ఢిల్లీకి వచ్చారు.

## ఆర్డర్ ఆఫ్ జాయెద్

పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. జమ్మూ కశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం రద్దు చేసింది. ఈ వ్యవహారంపై మండిపడుతున్న పాకిస్థాన్ ప్రపంచదేశాల మందు భారత్‌ను దోషిగా నిలబెట్టేందుకు ప్రయత్నించి విఫలమైంది. ఇస్లామిక్ దేశాలు సైతం పాక్‌కు ముఖం చాటేశాయి. ఇస్లామిక్ దేశాల సాయాన్ని పాకిస్థాన్ కోరుతున్న తరుణంలోనే.. మోదీకి యూఏఈ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందజేయడం గమనార్హం.

# శ్రీకృష్ణావతారంలో దర్శనమిచ్చిన శ్రీ బలిగిరి ప్రసన్న వెంకటేశ్వర స్వామి



అల్లిపురం: అల్లిపురం వెంకటేశ్వరమెట్టపై వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ బలిగిరి ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ కృష్ణావతారంలో శ్రీ బలిగిరి ప్రసన్న వేంకటేశ్వర స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు జి. రాఘవాచార్యులు శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా అభిషేకం, ప్రత్యేక పూజలు, సహస్ర నామార్చనలు, అష్టోత్తరములు నిర్వహించి దూప, దీప, నైవేద్యములతోపాటు శ్రీ స్వామివారికి మంత్ర పుష్పములు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ కృష్ణావతారంలో దర్శనమిచ్చిన శ్రీ బలిగిరి ప్రసన్న వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ఆధ్యాత్మిక అనుభూతిని పొంది తీర్థప్రసాదమును స్వీకరించారు. శ్రీ కృష్ణావతారం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారిణి కె.పద్మావతి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ సిబ్బంది, స్థానికులు పరిసర ప్రాంతవాసులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

# ఇళ్ల స్థలాలు లేనివారు కోసం సర్వే చేయండి



పరవాడ : మండలములో ఇల్లు స్థలాలు లేని వారు కోసము సర్వే చేయండి అని నూతనంగాఎంపిక కాబడిన వాలేంటర్లుకు పరవాడతహశీల్దార్ గంగాధర్‌రావు పిలుపునిచ్చారు. శనివారము పరవాడ ఎంపిడిఒ కార్యలయంలో ఏర్పాటు చేయబడిన వాలంటర్లు సమావేశంలో అయన మాట్లడుతూ ప్రతిగ్రామంలో గల వాలెంటర్లు వారికి అప్పజెప్పిన యాభైఇల్లుకు డోరు టూ డోర్ కు వెళ్ళి ఇల్లు స్థలాలు కోసము సర్వే చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్ పిడిఒ కరుణాకుమారి, ఇఒఆర్ డి.పద్మజ, హౌసింగ్ ఎఇ తదితరులు పాల్గొన్నారు.

# ఏపిఆర్‌సెట్ కన్వీనర్‌గా ఆచార్య కె.శ్రీనివాస రావు

- ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత విద్యా మండలి
- ఉత్తర్వులు అందజేసి అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వకళాపరిషత్ : రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో పరిశోధనల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపిరీసెర్చ్ సెట్ (ఏపిఆర్‌సెట్) ప్రవేశ పరీక్ష కన్వీనర్‌గా ఏయూ స్టాటస్టిక్స్ విభాగం సీనియర్ ఆచార్యులు కె.శ్రీనివాస రావును నియమిస్తూ ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హేమచంద్రా రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పరీక్ష నిర్వహణ బాధ్యతలను ఏయూ చేపట్టనుంది. ఏపిఆర్‌సెట్ చైర్మన్‌గా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి వ్యవహరిస్తారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను ఏయూకు ఉన్నత విద్యామండలి పంపింది. ఏపిఆర్‌సెట్ కన్వీనర్‌గా నియమితులైన ఆచార్య కె.శ్రీనివాసరావును వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో శనివారం ఉదయం అభినందించారు. ఉత్తర్వులను ఆచార్య శ్రీనివాస రావుకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. వర్సిటీ పరంగా అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందిస్తామన్నారు.

ఆచార్య కె.శ్రీనివాస రావు ప్రస్తుతం ఏయూ స్టాటస్టిక్స్ విభాగాధిపతిగా, ఏపిసెట్ మెంబర్ సెక్రటరీగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. గతంలో నిర్వహించిన ఏపిఆర్‌సెట్‌కు సైతం ఆచార్య శ్రీనివాస రావు కన్వీనర్‌గా సేవలు అందించారు.



గ్రేటర్ విశాఖ 41వ వార్డు భవాని గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజావేదికలో ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న ఎంఎల్ఏ పిజివిఆర్ నాయుడు (గణబాబు) ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పెంటకోట త్రినాధ్, వార్డు యువ నాయకుడు కార్తీక్ ( కుట్ట ), పెంటకోట విజయ్, పి.వి. రమణ, మరియు వార్డు నాయకులు పాల్గొన్నారు.

# మురికివాడలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించండి



కంచరపాలెం : ఇటీవలే వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన సరూప ను అంతర్ జాతీయ మానవహక్కుల సంఘం రాష్ట్ర ఇంచార్జ్ కంచరాన కిరణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు జీవీఎంసీ 39 వ వార్డు పరిది మాధవధార ఉడా కోలని వద్ద నున్న ఏసిపి కార్యలయంలో ఆమెను కలసి పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలియజేశారు. వెస్ట్ సబ్ డివిజన్ పరిది లో మురికి వాడలు అదికంగా ఉన్నాయని అక్కడ నివసిస్తున్న ప్రజలకు చట్టాలపై పూర్తి స్థాయిలో అవగహన లేకపోవటంతో వారు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారని అటువంటి ప్రాంతల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారికి చట్టాలపై అవగహన కల్పించాలని విజ్ఞప్తి చేసారు . అదేవిదంగా మైనర్ బాలికలపై అఘాయిత్యాలు అధికమౌతున్నాయని అటువంటి ఘటనలకు అడ్డు కట్ట వేసి బాధ్యలను కఠినంగా శిక్షించాలని ఈసందర్భంగా ఆయన కోరారు . కార్యక్రమంలో సాయి సయింతిక పౌండేషన్ సభ్యులు మల్లేష్ , భాస్కర్ రావు తదితరులు పాల్గున్నారు.

# ప్లాస్టిక్ వాడకంపై అవగాహన




భీమునిపట్నం : స్థానిక ఎస్.ఓ.ఎస్ పిల్లలు నేరళ్లవలస కోలనీ లో ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కలిప్పించారు. ప్రస్తుతం అందరూ ఎక్కువుగా ప్లాస్టిక్ బ్యాగ్స్ వాడుతున్నారని. ప్లాస్టిక్ వాడడం వల్ల జరిగే ఇబ్బందులను వివరించారు,

వాటిని వాడం మానేసి కాగితం కవరులు వాడాలని ఎన్ వి కోలని అవగాహన కలిప్పించారు.

ఎస్.ఓ.ఎస్ పిల్లలు కాగితం బ్యాగ్ లు వాళ్ళే తయారు చేసి అందరికి పంపిణి చేశారు. దీనిలో అరవై మంది ఎస్.ఓ.ఎస్. బాల బాలికలు, హెచ్.ఎస్.బి.సి. సిబ్బంది,ఎస్ ఓ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం పై

# అవగాహనా కార్యక్రమం



కంచరపాలెం : ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం ( అండర్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ) పై ట్రైనింగ్ కార్యక్రమం పి బి ఎల్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ సైట్ కార్యాలయం ఎన్ హెచ్ 5 లంకెలపాలెం వద్ద సానీ హెవీ ఇండస్ట్రీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యములో విశాఖపట్నం హెవీ క్రేన్ అసోసియేషన్ మరియు అల్ ఇండియా క్రేన్స్ నేతృత్వములో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సానీ హెవీ ఇండస్ట్రీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ట్రైనింగ్ మేనేజర్ శశిధర్ చౌదరి ముఖ్య అతిధిగా శశిధర్ చౌదరి ముఖ్య తిరిగి వచ్చేసి తొలుతగా జ్యోతి ప్రజ్వలన తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భాముగా అయన మాట్లాడుతూ క్రేన్ ఆపరేటర్లు విధి నిర్వహణలో పలు రక్షణ పరమైన చర్యలు తీసుకోవాలని, అయన అన్నారు. ముఖ్యముగా క్రేన్‌లో వివిధ పరికరాలపై అవగాహనా కలిపించారు .

ఈ మేరకు పాల్గొన్న ఆపరేటర్లకు శిక్షణ అనంతరం ప్రభుత్వంచే గుర్తించబడిన సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదే విధముగా శిక్షణా అనంతరం ఆపరేటర్ల కు వారి వారి బ్యాంకు కాతాలకూ రూ 500 రూపాయలు రూ 3 లక్షలా బీమా పధకం కూడా వర్తింప చేయుదురని పేర్కొన్నారు .ఈ ట్రైనింగ్ కార్యక్రమం ఈ నెల 25 వరకు నిర్వహిస్తు న్నామని తెలిపారు .ఈ కార్యాక్రమములో సుమారుగా 100 మందికి పైగా భారీ హెవీ క్రేన్ ఆపరేటర్లు పాల్గొన్నారు ఈ కార్యక్రములో ఛైర్మెన్ పూసర్ల రాజేష్ , అధ్యక్షుడు లీలా రాఘవరావు , కార్యదర్శి వెంకు మహంతి చంద్ర శేఖర్ , కమిటీ సభ్యులు ఎల్ వినయ్ , బి రవీంద్ర రెడ్డి , బాగి రెడ్డి , కృష్ణం రాజు కోటేశ్వర రావు మరియు అధిక సంఖ్యలో క్రేన్ ఆపరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు .




ఈ నెల 30-08-2019న గోపాలపట్నం, జిల్లా పరిషత్ హై స్కూల్ ఇండోర్ స్టేడియంనందు జరుగుతున్నటువంటి Mr. ఆంధ్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్-2019. ఛాంపియన్ అఫ్ ఛాంపియన్‌కప్ ను ఉదయం 10 గంటలకు పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు), పశ్చిమ నియోగకవర్గ శాసనసభ్యులు వారి కార్యాలయమునందు వారి చేతులమీదుగా కప్ ఓపెన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ.పి. సెక్రటరీ పి.ఎస్.సాల్మన్ రాజు, ఎల్లపు శ్రీను, ఎస్. నూకరాజు, ఎస్. శ్రీను, రమేష్, బాలు, జి.పురుషోత్తం ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మంత్రి దృష్టికి ఉత్తర నియోజకవర్గ సమస్యలు - కె కె రాజు



విశాఖపట్నం : నగర పర్యటన ను వచ్చిన ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ ను ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు కలిసి నియోజకవర్గం లో గల ఆ శాఖ కు సంబంధించిన సమస్యలు విన్నవించి వినతి పత్రం అందజేశారు.

ముఖ్యగా నియోజకవర్గ పరిధి ఎక్కువగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తు పేదవారు ఎక్కువగా ఉన్నారని వారికి ఏ ఆరోగ్య సమస్య వచ్చినా కె జి హెచ్ కి వెళ్ళవలసి వస్తుందని కొండలు దిగి హాస్పిటల్‌కు చేరే సరికి కొంతమంది కి ప్రాణాలు పోతున్నాయని కావున అత్యవసర కేసులు కైలాసపురం లో గల పోర్ట్ హాస్పిటల్ లో జాయిన్ చేసుకునే విధముగా పోర్ట్ ట్రస్టు చైర్మన్ కు లేఖ రాయాలని కోరారు అలాగే నియోజకవర్గ ముఖ్యమంత్రి ఆరోగ్య కేద్రాలు పెంచాలని వాటి ద్వారా మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు.

ఈ రెండు వినతులు పై స్పందించిన మంత్రి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పినట్లు కె కె రాజు తెలిపారు.

# గీతంలో ఆర్థోడాంటిక్స్ పి.జి విద్యార్థులకు జాతీయ సమ్మేళనం



సాగర్‌నగర్ : దంత వైద్య రంగంలో వంకరపళ్ళు, దవడలలో లోపాలు, దంతాల అమరిక సమస్యల వంటి వాటికి చికిత్సను అందించే ఆర్థోడాంటిక్స్ దంత వైద్య నిపుణుల జాతీయ స్థాయి పునశ్చరణ శిక్షణ తరగతులు గీతం దంత వైద్య కళాశాల అస్పత్రి లో శనివారం ప్రారంహభం అయ్యాయి. రెండు రోజులపాటు జరిగే ఈ జాతీయ స్థాయి కార్యక్రమానికి దాదాపు 90 మంది పి.జి దంత వైద్య విద్యార్థులు హజరయ్యారు. ఇండియన్ ఆర్థోడాంటిక్స్ సొసైటీ అకాడమిక్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ పునీత్ బాత్రా, అద్యక్షుడు డాక్టర్ ప్రదీప్ జైన్, ప్రముఖ దంత వైద్యలు డాక్టర్ డి.ఎస్.రాజు, డాక్టర్ అశోక్ సురానా హజరై ఆర్థోడాంటిక్స్ రంగంలో వస్తున్న మార్పులను వివరించారు. కార్యక్రమ నిర్వహక కమిటి ఛైర్మన్ , గీతం దంత వైద్య కళాశాల మరియు అస్పత్రి పిన్సిపాల్ డాక్టర్ కె.గంగాధర ప్రసాద్ ఆర్థోడాంటిక్స్ వైద్య నిపుణలకు పెరుగుతున్న ప్రాదాన్యతను వివరించారు. నిర్వాహక కార్యదర్శి డాక్టర్ వై.ఎన్.శశిధర్ రెండురోజుల పాటు జరిగే పి.జి విద్యార్థుల జాతీయ సమ్మేళనంలో ఆర్థోడాంటిక్స్ ఎథిక్స్, ఆర్ట్ ఆఫ్ సైంటిఫక్ రీడింగ్ అండ్ రైటింగ్, ఆర్థోడాంటిక్స్ రికార్డ్స్, క్లీనికల్ ఫోటోగ్రఫీ, డేటా మైనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై అవగాహన కలిగిస్తామన్నారు.

# వైభవంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు

మధురవాడ : శ్రీ కృష్ణ జన్మాష్టమి 2019 కార్యక్రమాల వేదికను భారి వర్షము కారణముగా ఆళ్వార్ దాస్ గ్రౌండ్, ఎంవీపీ నుంచి వైజాగ్ కన్వెన్సన్స్ ఫంక్షన్ హాల్, పీఎం పాలెం, క్రికెట్ స్టేడియం వద్దకు మార్చడమైనది.

24 వ తేదీ శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భముగా వైజాగ్ కన్వెన్సన్స్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన కార్యక్రమాలు ఉదయం 10 గంట లకు హరి నామ జప యజ్ఞముతో ప్రారంభమైనది. ఈ యజ్ఞ నిర్వహ ణమునకు ఒక ప్రత్యేక మండపము ఏర్పాటు చేయబడినది. మండపము లోపల వరుసగా 108 పలకలు క్రింద అమర్చబడి ఉంటాయి. భక్తులు ఒక పలక తరువాత మరి యొక పలక మీదకు నడుస్తూ 108 సార్లు హరే కృష్ణ మహ మంత్రాన్ని 108 పలకల మీద జపిస్తారు.



**బాల గోపాలునికి ఊయ్యాల సేవ** : ఈ ఉత్సవంలో భాగముగా బృందావనమ్ నుంచి వచ్చిన లడ్డుగోపాలునికి మృదువైన ఉయ్యాలలో సేవలో భక్తులు పాల్గొని తన్మయము చెందినారు. శనివారం కార్యక్రమములో ఎమ్మెల్యే గణబాబు పాల్గొని శ్రీ కృష్ణ భగవానునికి ఉయ్యాల సేవ నిర్వహించినారు.

శ్రీ శ్రీ రాధా కృష్ణ , కృష్ణ బలరాం మరియు హరే కృష్ణ మూవ్మెంట్ వ్యవస్థాప ఆచార్య శ్రీ శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభు పాదుల దర్శనాన్ని భక్తులకు కలిపించడం జరిగింది.

## బిజేపి పార్టీ సభ్యత్వ నమోదు గడువు తేదీ పొడిగింపు

భీమునిపట్నం: భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు గడువు తేదీ డిశంబర్ నెలాఖరు వరకు పెంచినట్లు బిజెపి పార్టీ నాయకులు పి.శ్రీధర్, సత్తరపు వాయు నందనరావులు తెలిపారు. గతంలో ఏప్రిల్ 6వతేదీ నుంచి ఆగష్టు 20వ తేదీ వరకు కాల వ్యవది ఇచ్చారని ఆ గడువు డిశంబర్ నెలాఖరు వరకు పెంచినట్టు చెప్పారు. ఎవరైనా పేర్లు నమోదు చేసుకోవాలనీ అనుకుంటే పి.శ్రీధర్ 9885579881, సత్తరపు వాయు నందన రావు 9396449508 ఫోన్ నంబర్లను సంప్రదించా లని కోరారు. ఉప్పాడ అప్పారావు, కోరాడ అప్పారావు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### కీలకాంశంగా గోప్యత

నేటికి సరిగ్గా రెండేండ్ల కిందట.. 2017 ఆగస్టు 23వ తేదీన పౌరుల గోప్యతను ప్రాథమిక హక్కు గా గుర్తిస్తూ పరమోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. అయినా ఇటీవల మళ్ళా ఇదే అంశం సుప్రీంకోర్టు ముందుకు వచ్చిందంటే, వర్తమాన కాలంలో గోప్యత ఎంత కీలకాంశం గా మారిందో అర్థం చేసుకోవచ్చు. ఆధార్‌ను సోషల్ మీడియాకు అనుసంధానం చేసే విషయంలో మద్రాసు హైకోర్టులో రెండు పిటిషన్లపై వాదోపవాదాలు సాగి విచారణ తుది దశకు చేరుకున్నది. ఇదే అంశంపై బొంబాయి, మధ్యప్రదేశ్ హైకోర్టులలో ఒక్కో పిటిషన్ దాఖలైంది. ఫేక్‌న్యూస్‌ను, అవమానకర వ్యాసాలను, అసభ్య అంశాలను, దేశద్రోహ, ఉగ్రవాద సమాచారాన్ని అరికట్టడానికి సోషల్ మీడియాకు ఆధార్‌ను అనుసంధానం చేయాలని తమిళనాడు ప్రభుత్వం వాదిస్తున్నది. కానీ సోషల్ మీడియాలో సాగే సమాచారం ఏమిటో తమకే తెలువదనీ, వినియోగదారుల గోప్యతా హక్కుకు తాము భంగం కలిగించలేమని ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా వేదికలు అంటున్నా యి. వేర్వేరు హైకోర్టులలో విచారణలు సాగుతున్నందున, వీటన్నిటినీ కలిపి విచారించాలని ఈ సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. దీంతో మద్రాసు హైకోర్టు విచారణ సాగించవచ్చునని, అయితే తుదితీర్పు ఇవ్వకూడదని ప్రస్తుతానికి సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆన్‌లైన్ గోప్యతా హక్కు కు, వెబ్‌ను వేదికగా చేసుకునే నేరస్థులను పట్టుకోవడానికి రాజ్యానికి ఉన్న హక్కుకు మధ్య సమతుల్యత సాధించవలసి ఉన్నదని కూడా సుప్రీంకోర్టు అభిప్రాయపడ్డది. దీన్నిబట్టి గతంలో సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ, గోప్యతా హక్కుపై ఇకముందు కూడా చర్చ సాగబోతున్నద ని స్పష్టమవుతున్నది. సుప్రీంకోర్టు రెండేండ్ల కిందట ఇచ్చిన విస్పష్టమైన తీర్పులో గోప్యతా హక్కు జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛలో భాగమని పేర్కొన్నది. పౌరుల వ్యక్తిగత అంశాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోకూడదనే ప్రజాస్వామిక సూత్రం ఇప్పటికే సుస్థిరపడ్డది. అయితే సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోయి ఆన్‌లైన్ ప్రైవసీ అనేది కొత్తగా రావడంతో మరోసారి ధ్రువీకరించుకోవలసిన అవసరం ఏర్పడ్డది. సోషల్‌మీడియాలో కొన్ని పెడధోరణులు పొడసూపుతున్న మాట నిజమే. సంఘవిద్రోహ, ప్రజాస్వామ్య వ్యతిరేక, విద్వేష భావజాలం ప్రచారమవుతున్నది. ఉన్మాదశక్తులు కొందరు ప్రముఖులను, సామాన్యులను వారి అభిప్రాయాలు వెల్లడించకుండా బెదిరిస్తున్నాయి. ఈ వికృత పోకడలను అరికట్టడం అవసరం. అయి తే ప్రభుత్వాలు తలుచుకుంటే ఇప్పు డున్న చట్టాలతోనే, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక హంగులతోనే నేరస్థులను గుర్తించవచ్చు. ఇటీవల సార్వత్రిక ఎన్నికలకు ముందు అధికార పక్షానికి అనుకూలంగా ఫేక్‌న్యూస్ సోషల్ మీడియాలో వరదలా వచ్చిపడ్డది. ఇంకా వస్తూనే ఉన్నది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం కనీస ప్రయత్నం చేయడం లేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోతే ఆధార్‌ను అనుసంధానం చేసినా ఫలితం ఉండదు. ప్రభుత్వం సదుద్దేశంతోనైనా పౌరుల హక్కులకు భంగం కలిగించే వెసులుబాట్లు పొందకూడదు. ప్రజల ఆలోచనలను, చర్యలను నిరంతరం పసిగట్టే ఏర్పాట్లు ప్రభుత్వం చేతిలో ఉండటం నిరంకుశ వ్యవస్థ లక్షణం. సాధారణ పరిస్థితుల్లో హక్కుల పరిరక్షణ ప్రాధాన్యం అర్థంకాదు. కానీ నిరంకుశశక్తులు అవతరించినప్పుడు వాటికి అవరోధంగా ఉండే రాజ్యాంగపరమైన రక్షణల అవసరం తెలిసివస్తుంది. ఒకప్పుడు మీడియా స్థూలంగా ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేది. కొన్ని విలువలు, లక్ష్యాల కోసం మీడియా సంస్థలు ఏర్పడేవి. కానీ ఇప్పుడు అనేక రాజకీయ, పారిశ్రామిక సంస్థలు మీడియాను నియంత్రిస్తున్నయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా ప్రజాస్వామిక స్వభావాన్ని కలిగి ఉన్నదనే వాదన కూడా బలమైనదే. ఇప్పుడు సుప్రీంకోర్టు ముందుకు వచ్చిన వివాదంలో- ప్రభుత్వం గోప్యత హక్కును హరించే వాదనలు చేస్తుంటే, విదేశీ మూలాలు గల ఫేస్‌బుక్ తదితర సంస్థలు మాత్రం గోప్యతా హక్కుకు అనుకూలంగా వాదిస్తున్నాయి. వీటి ధోరణి ప్రగతిశీలంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నట్టు కనిపిస్తున్నది. కానీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గోప్యతా హక్కు కోసం మాట్లాడుతున్న ఈ సంస్థలు స్వయం గా డేటా చౌర్యానికి పాల్పడుతున్నాయి. పౌరుడికి గోప్యతా హక్కు ఉండాలీ అంటే అది ప్రభుత్వం నుంచే కాదు, ప్రైవేటు సంస్థల నుంచి కూడా అని అర్థం చేసుకోవాలె. గత శతాబ్దంలో వ్యాపార రంగానికి చమురు ఎంత ప్రధాన పాత్ర వహించిందో ఇప్పుడు డిజిటల్ ఎకానమీలో డేటాకు అంత ప్రాముఖ్యం ఉన్నదని ఆర్థికవేత్తలు అంటున్నారు. డేటాను సేకరించడం, నిలువ చేయడం, అమ్ముకోవడం అనేవి కీలకమైన అంశాలు. ప్రజలకు తెలువకుండా వారి డేటాను ఉపయోగించుకోవడం చౌర్యమే. ఈ సంస్థలకు అనుకూలంగా చట్టాలను మార్చాలంటూ అమెరికా మన దేశం మీద ఒత్తిడి తెస్తున్నది. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండటం అవసరం.

## కేన్సర్ గుర్తింపు లో నియోప్లేసియా కీలకం

### గీతం వైద్య నిపుణుడు డాక్టర్ కె.ప్రసాద్‌రెడ్డి



సాగర్‌నగర్ : కేన్సర్ మహమ్మారిని ఖచ్చితంగా గుర్తించడంలో కణతుల పరిశీలన మరియు గుణాత్మక విశ్లేషణ (నియోప్లేసియా) అత్యంత కీలకమైనదని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) పాథాలజీ ప్రొఫెసర్ డాక్టర్ కె.ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రీసెర్చి ఫోరం శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన నియో ప్లేసియా ప్రాధాన్యతపై ప్రసంగించారు. శరీరంలో కణుతుల అవాంఛనీయ పెరుగుదల పై క్లినికల్ పరీక్షలు నిశితంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. చాలా కేసులలో ఈ పరీక్షల విషయంలో సరిఅయిన అవగాహన లేక కేన్సర్ నిర్ధారణ జఠిలం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇమ్యునోహిస్టోకెమిస్ట్రీ ,మాలిక్యులర్ డ యగ్నసిస్ వంటివి కణుతుల ఖచ్చిత నిర్ధారణకు ఉపయోగపడతాయన్నారు. గతంలో కంటే ప్రస్తుతం కేన్సర్ కేసులు పెరగటానికి మారుతున్న ఆహరపు అలవాట్లు, వత్తిడులుతో పాటు కాలుష్యం పెరగడం కారణమన్నారు.

గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలోని వివిధ విభాగల మధ్య పరస్పర సమన్వయంతో పరిశోధనలు జరగాలన్నారు. అంతరవిభాగ అధ్యయనాలను గీతం ప్రోత్సహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రీసెర్చిఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్.గణపతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలి

### ఏపీ జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు




కాకినాడ: రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వేగవంతంగా పరిష్కరించాలని ఏపీ జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు కోరారు. జిల్లాల పర్యటనలో భాగంగా జెఏసి నాయకులు శనివారం కాకినాడలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సీపీఎస్ రద్దు , కార్మికుల, ఉద్యోగుల వేతనాల చెల్లింపు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ తదితర నిర్ణయాలను తొలి సమావేశంలోనే ప్రస్తావించిన ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి అభినందనీయుడని అన్నారు.అలాగే ఆర్టీసీ విలీనంపై కూడా తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు.నూతన ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు నెలలు దాటినందున ఉద్యోగుల సమస్యలపై వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కోరారు.శాఖాపరమైన సంఘాల గుర్తింపును గత 20 సంIIలుగా చేపట్టలేదని తక్షణం గుర్తించాలన్నారు.

అలాగే హెల్త్ కార్డులపై పూర్తి స్థాయి వైద్యసేవలు అందక ఉద్యోగులు తీ్ర ఇక్కట్లు ఎదుర్కొంటు న్నారన్నారు.

ప్రైవేటు వైద్యశాలలకు దాదాపు 203 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని దీంతో హెల్త్ కార్డులపై చికిత్స అందించ కుండా రీఎంబార్స్‌మెంట్ ప్రోత్సహిస్తున్నారన్నారు.

హెల్త్ కార్డులకు నెలవారీ రూ.112లు తమ వేతనాల నుండి కట్ చేస్తున్నారని ఈ మొత్తం పెంచేందుకు తమ ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి విన్నవించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టివి.ఫణి పేర్రాజు, జిల్లా అధ్యక్షులు త్రినాధ్, పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య స్కూల్‌లో ఆ'బాలగోపాలం'

### అలరించిన గోపికా శ్రీకృష్ణుల రూపంలో చిన్నారులు



విశాఖపట్నం : స్థానిక శ్రీచైతన్య స్కూల్, రామ్‌నగర్ బ్రాంచిలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు ధరించిన కృష్ణుడు, రుక్మిణి మరియు గోపికల వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారులు శ్రీకృష్ణ లీలలు అను నాటికను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు గీతాలు ఆలపించి నృత్యాలు చేసారు. ప్రిన్సిపాల్ డి.భాను గణేష్ గారు కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీచైతన్య విద్యా సంస్థల ఉత్తరాంధ్ర జోన్ ఎ.జి.ఎమ్. -ఎమ్.వి. సురేష్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను, పండుగలను విద్యార్థులకు తెలియచేయాల్సిన బాధ్యత మనందరికీ ఉందని, అందుకే శ్రీచైతన్య అన్ని పండగలను ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. మరియు ఈ కార్యక్రమానికి చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా॥ గొండు సీతారామ్ పాల్గొని విద్యార్థులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూ చిన్నారుల నృత్యాలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వన్‌టౌన్ ఏరియాలో కృష్ణాష్టమి



విశాఖపట్నం : ప్రేమ్ సాగర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఏరియా శ్యాంబాబా ఆలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రార్థనా మందిరంలో బృందావనం నుంచి వచ్చిన పండితులు నిర్వహించిన రాసలీల కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ చైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు వైఎస్‌ఆర్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బెహరా వెంకట రత్నం, సింహాచలం, భక్తులు అనేక మంది పాల్గొన్నారు.

### క్లియర్‌టాక్స్, హెచ్‌డీఎఫ్‌సీ భాగస్వామ్యంతో..

## ఉచితంగా ఆదాయపు పన్ను రిటర్న్ ఈ - ఫైలింగ్

విశాఖపట్నం : క్లియర్‌టాక్స్, హెచ్‌డీఎఫ్‌సీ భాగస్వామ్యంతో ఉచితంగా ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేసుకునేందుకు వీలుగా సరళీక ృతం చేసిన ఈ - ఫైలింగ్‌ను అందించనున్నట్లు క్లియర్‌టాక్స్ వ్యవస్థాపకుడు, సీఈవో అర్చిత్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఆదాయపు పన్ను దాఖలుకు పరిష్కారాలను అందించే బెంగళూరు ఆధారిత ఫైనాన్షియల్ - టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ క్లియర్‌టాక్స్ 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఐటీఆర్ ఉచిత ఈ - ఫైలింగ్‌ను అందించే ఉద్దేశంతో ఇండియాలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. (అసెస్‌మెంట్ సంవత్సరం 2019-20), సీఏ - అసిస్టెడ్ టాక్స్ ఫైలింగ్ 50 లక్షలకు పైగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కస్టమర్లకు ప్రణాళికలు వేసిందన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ నెట్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫామ్ వినియోగదారుల ఈ - ఫైలింగ్ టాక్స్ రిటర్న్‌ల దాఖలులో ఏర్పడే ఇబ్బందులను తొలగించేందుకు క్లియర్‌టాక్స్ సహాయపడుతోందన్నారు. క్లియర్‌టాక్స్ సురక్షిత ప్లాట్‌ఫాం ఉచిత స్వీయ ఈ -ఫైలింగ్‌ను అందిస్తోందన్నారు. ఇది ఏడు నిమిషాల్లో పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. అసిస్టెడ్ ఫైలింగ్ అవసరం ఉన్నవారికి.. ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించడానికి రాయితీ చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ) సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వినియోగదారులకు రోజంగా క్లియర్‌టాక్స్ సపోర్ట్, టాక్స్ టూల్స్, కాలిక్యులేటర్లకు యాక్సెస్, సమగ్ర టాక్స్ గైడ్స్, పర్సన్ ఫైలింగ్ సపోర్ట్ కోసం ఆన్ - సైట్ హెల్ప్‌డెస్క్ తదితర సేవలు కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు.

## జగనన్న అమ్మఒడి పుస్తకాలను విడుదలచేసిన ఎ.యు వైస్ ఛాన్సర్



విశాఖపట్నం : ప్రజల సమస్యలను ప్రీత్యక్షంగా తెలుసుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంకల్పయాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని జగనన్న అమ్మఒడి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ నేపద్యంలో జగనన్న అమ్మఒడిపదకంలో భాగంగ విశాఖనగరంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ పోఫిసర్ పి.వి.జి.డి. ట్రసాద్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లడుతురాష్ట్రంలో ప్రజా సంకల్పయాత్ర ద్వారా ప్రత్యక్షంగా కలుసుకొని ఈ రాష్ట్ర ంలో బాలకార్మిక వ్యవస్తను నిర్మూలించే దిశగా, అదేవిధంగా పేదరికంలో ఎవరు చదువుకుదురం కాకు డదనే ఉద్దేశ్యంతో ప్రీతి తలిదండ్రులు తమ పిల్లలను బడికి పంపిచేందుకు గాను దేశంలో ఎక్కడాలేని విధంగా ఒక బృహత్తర జగనన్న అమ్మఒడి పథకాన్ని ప్రవేశపెట్టి తద్వారా. సంవత్సరానికి 15 వెలరుపా యిలు పథకం ద్వారా కులాలకి అతీతంగా లబ్దిచేకురుతున్న దేశములో మెట్టమెదటి విజన్ ఉన్న ముఖ్యమ రాత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు.

దీనిలో భగంగా విశాఖ పార్లమెంట్ పరిధిలో అనేక పాఠశాలలలో జగనన్న అమ్మఒడి పథకానికి ట్రచార కార్యక్రమలో భాగంగా అన్ని పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీని వైస్ ఛాన్సర్ పోఫిసర్ పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి చేతుల మిదగా ప్రారంభించడం జరిగించి ఈ కార్యక్రంలో వై.యస్.ఆర్ విద్యార్థివిభాగం జిల్లాఅద్యక్షుడు బి.కాంతారావు ఆధ్వర్యంలో జరగడం అభినందనీయము సేవాకార్యక్రమాలను విద్యార్థి విభాగం చేపట్టడం మంచి పరిణయం అని అభినందించారు.

ఈ కార్యక్రమములో వై.యస్.ఆర్.యస్.యు. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బి. కాంతారావు ఎయు అధ్యక్షుడు బిమెన్ రాష్ట్ర కార్యదర్శియం. కళ్యాణ్ బి. జోగారావు విధ్యార్థి నాయకులు సి.హెచ్ క్రాంతికిరణ్, సాయిక్రిష్ణ అనిల్, నిషెక్, లీలాక్రిష్ణ, పవన్ త్రినాథ్. మరియు అధిక సంక్యలో విధ్యార్థులు పాల్గొన్నరు.

## సత్యదేవుడ్ని దర్శించిన రాష్ట్ర మంత్రి పినిపే.విశ్వరూప్



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివార్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే.విశ్వరూప్ కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ మర్యాదలతో ఏసి రమేష్ బాబు,ఏఈవో ఎం.కె.టి.యన్.ప్రసాద్ ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేయగా ఏసి రమేష్ బాబు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్ మర్యాద పూర్వకముగా కలసి మంత్రి విశ్వరూప్ ను దుశ్శాలువాతో సన్మానించి శ్రీ స్వామివారి చిత్రపటమును అందజేశారు.

## నేషనల్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌నకు పుదుచ్చేరి క్రీడాకారుల ఎంపిక

యానాం: ఆగస్టు 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ లక్నోలో జరగనున్న 9వ నేషనల్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌నకు పుదుచ్చేరి రాష్ట్రం నుండి బత్తిన నీలిమ, గండి శత్రుఘ్నుడు పాల్గొనుచున్నట్లు యానాం డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి చింతా వెంకన్న, అధ్యక్షుడు కాపగంటి శేషసుమన్ తెలిపారు. ఈ ఇద్దరు విద్యార్థులకు ప్రస్తుతం కోచ్ పబ్బినీడి శేఖర్ దగ్గిర శిక్షణ తీసుకుంటున్నారు. అంతేకాకుండా 15 మంది అథ్లెటిక్స్ క్రీడాకారులకు 15 రోజుల శిక్షణ నిమిత్తం అథ్లెట్‌కు రెండు కోడి గ్రుడ్లు చొప్పున అధ్యక్షుడు కాపగంటి శేషసుమన్ ఈ 15 రోజులు తన వంతు సహాయ సహకారం అందిస్తున్నట్లు చింతా వెంకన్న తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నక్కల సుబ్బన్న, కొప్పనాతి భాస్కర్, ఐవికె మోహన్ మరియు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

ASTROLOGY
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్య/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

FINANCE
స్టేట్/సెంట్రల్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు మాత్రమే. రూ. 30వేల నుండి 3 లక్షల వరకు విశాఖ నుండి విజయవాడ వరకు మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్ (with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

## పాఠశాలకు కంప్యూటర్, సీలింగ్ ఫ్యాన్ అందజేత



కంప్యూటర్‌ను అందజేస్తున్న దృశ్యం

నాతవరం : నాతవరం మండలం ములగపూడి పాఠ శాల యాజమాన్య కమిటీ సమావేశంలో ఉపాధ్యా యుడు కాశపు నానాజీ కోరిన మేరకు స్పందించిన చెరుకూరి లోవరాజు కంప్యూ టర్‌ను, సింగంపల్లి కనక సీలింగ్ ఫ్యాన్‌ను పాఠశాలకు శనివారం అందజేశారు. ఈ మేరకు ఎంఇఒ టి.అమృతకుమార్ చేతుల మీదుగా వీటిని అందజేశారు ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లా డుతూ పిల్లల తల్లిదండ్రులు పాఠశాల అభి వృద్ధి చేసు కోవడంలో మిగిలిన వారు కూడా ఆద ర్శంగా తీసుకుని అభివృద్ధి చేసుకోవాలని సూచిం చారు. గ్రామ యువత పాఠశాల గార్డెన్‌లో మొక్కలు పెంచుటకు తమ సహకారం అందిస్తామన్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయ్ కుమార్, ఉపాధ్యాయుడు కాశపు నానాజీ, సీఆర్పీ అరుణ, జ్యోతి, సెక్రెటరీ చినబాబు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విశాఖ పర్యటనలో భాగంగా సర్క్యూట్‌హౌస్ లో వున్నా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నానీ, రాష్ట్ర రోడ్స్ మరియు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణ దాస్‌లను మర్యాద పూర్వకంగా కలుసుకొన్న నగర వై.ఎస్.ఆర్ సీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కరణం కృష్ణ

## పుట్టినరోజు సందర్భంగా చీరలు పంపిణీ



భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ గ్రామ మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు సరగడ రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీ మాజీ చైర్మన్ కోట హరినాధరావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఉన్నత ఉద్యోగాలను నిర్వహించిన హరినాధరావు సమాజ సేవ పట్ల, పేద బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ అధ్యక్షుడు కోట మల్లిఖార్జున రావు మాట్లాడుతూ మా సోద రుడు హరినాథారావు సేవా కార్య క్రమాలు ద్వారా ఎంతో గుర్తింపు పొందారని ఆయన మా కుటుం బానికి స్పూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి పేద మత్స్యకార మహిళలు 50 మందికి చీరలు పంచిపెట్టారు. అలాగే వి కేర్ యూ స్వచ్ఛంద సంస్థకు 1500 రూపాయలు విరాళంగా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## గిరిజన యువతిని హత్యచేసిన నిందుతుడ్ని వెంటనే పట్టుకోవాలి

### ఐద్వా నాయకురాలు కాసులమ్మ



అనంతగిరి : అరకువేలి మండలం పెదలబుడు పంచాయతీ శరభగుడా గ్రామానికి చెందిన గిరిజన యువతి కిల్లో పుష్పను హత్య చారానికి గురై హత్య చేయబడ్డాదని హత్యకు పాల్పడిన నిందితుడిని వెంటనే శిక్షించాలని...

అనంతగిరి మండల కేంద్రము లో గిరిజన మహిళ సంఘ ఐద్వా నాయకురాలు ప్రెసిడెంట్ కాసులమ్మ, సుమిత్ర, దేవి, శ్రావణి డిమాండ్ చేశారు.

## జోనల్ కమిషనర్ 11,12 వార్డుల పర్యటన

భీమునిపట్నం: తగరపువలస 11,12వార్డుల లో భీమిలి జోనల్ కమిషనర్ గోవిందరావు ఆ వార్డ్ ల అధ్యక్షులు చిప్పాడ వెంకటేష్, జగన్నాథ ఎల్లాజీ, ఎస్.నాగిరెడ్డి, చెట్ల నర్సింగ్ ,ఆధ్వర్యంలో పర్యటించారు. వార్డులలో నున్న సమస్యలు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ చూసినా త్రాగునీరు సమస్య ఎక్కువగా ఉన్నదని గ్రామస్తులు తెలిపారు. డ్రెయిన్లు పాడయ్యి పోవడం వలన ఆంధ్రాబ్యాంక్ నుండి ఈ సేవ వెళ్లే మార్గంలో బస్ లు వస్తే కనీసం బైక్ వెళ్ళడానికి కూడ దారి ఉండడం లేదని అన్నారు. రోడ్లు ఇరుకుగా ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. వీధి లైట్లు కూడా సరిగా వెలగటం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, జి.వి.రమణ, గుడివాడ అప్పలరాజు, యూత్, మహిళ,ఎస్సీ,అధ్యక్షులు బింగి హరి కిరణ్ రెడ్డి, పందిరి విజయ్, జీరు సుజాత,ప్రమీల,వార్డు నాయకులు చేట్ల శ్రీను,నీలాపు సురేష్, అప్పల సూరమ్మ, రామయమ్మ, వార్డు అధ్యక్షులు జి. ఈశ్వరరావు, దుంప సాయి రెడ్డి,కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "శ్రీల ప్రభుపాదుల" వారి ఆవిర్భావ దినోత్సవం



విశాఖపట్నం : సాగర్ నగర్ ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్వర్యంలో ఇస్కాన్ నగరశాఖ అధ్యక్షులు సాంబదాస్ మాతాజి నితాయిసేవినిల సారథ్యంలో సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో ఘనంగా ఇస్కాన్ అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ వ్యవస్థాపకులు జగద్గురువు శ్రీల ప్రభు పాదుల వారి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా మంది రంలో వేంచేసియున్న దివ్య మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి దర్శన హారతి, శ్రీల ప్రభుపాద లీలా మృతం, నందనోత్సవం మరియు అభిషేకాన్ని నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రభుపాదుల విగ్రహానికి పుష్పాభిషేకం నిర్వహిం చారు. అనంతరం ఇస్కాన్ విశాఖ నగరశాఖ అధ్యక్షులు సాంబదాస్ జగద్గురువు శ్రీల ప్రభుపాదుల వారు ఇస్కాన్ ఆవిర్భావం కోసం నిష్కామఖర్మతో ఆచరించిన ఆధ్మాత్మిక సేవలను కొనియాడారు. విశ్వవ్యాప్తంగా శ్రీరాధ కృష్ణ ఇస్కాన్ మందిరాలలో ప్రభు పాదుల వారి దివ్యా శీస్సులతో అనేక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను, ధార్మిక కార్య క్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగద్గురువు శ్రీల ప్రభుపాదుల వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు జీవించాలన్నారు.




అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదములు, అన్నప్రసాదము వితరణ చేయడ మైనది. ఈ

కార్యక్రమంలో ఇస్కాన్ విశాఖ నగరశాఖ అధ్యక్షులు సాంబ దాస్, మతాజీ నితాయిసేవిని, ప్రముఖ ఆధ్యా త్మికవేత్త ఎం.వి.రాజ శేఖర్ ఇస్కాన్ జీవితకాల సభ్యులు నగరానికి చెందిన పలువురు ప్రముఖులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 'స్ఫూర్తి' సేవాసంస్థ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం

విశాఖపట్నం : 'స్ఫూర్తి' సేవాసంస్థ అందిస్తున్న సేవలలో భాగంగా ఈనెల ఆఖరు ఆదివారం (నేడు) ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించెదరు. పెందుర్తి దగ్గరున్న 'సరిపల్లి' గ్రామంలో గల 'శ్రీ సాయి బాలాజీనగర్ లే అవుట్' గల 'స్ఫూర్తి సేవా సదన్' భవనంలో ఉచిత వైద్య సేవలు అందించెదరు. ప్రముఖ వైద్యులు డా.బి.వి.భాస్కర్ (బిహెచ్ఎంఎస్) కెజిహెచ్ దగ్గరున్న చందన హోమియో క్లినిక్ నుండి వచ్చి పరీక్షలను నిర్వహించెదరు. డాక్టర్ సలహా మేరకు అందరికి ఉచితంగా మందులు 'స్ఫూర్తి' సేవా సంస్థవారు ఇచ్చెదరు. కావున ఈ సదవకాశమును అందరూ ఉపయోగించుకోవలసినదిగా కార్యనిర్వాహక ధర్మకర్త నీలి జగదీష్ తెలిపారు.



సంత్ నిరంకారీ ఛారిటబుల్ ఫౌండేషన్ ద్వారా సంత్ నిరంకారీ మండల అధ్యక్షుల ప్రేమ్‌జీ మిరిపురి వారి సమక్షంలో హాజరయ్యారు. రుషికొండ విద్యార్ధులకు ఆటలకు సంబంధించిన సామాగ్రి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వాడపాలెం మాజీ సర్పంచ్ చెన్నాదాసు విచ్చేశారు. ఈ సంస్థ 1929లో స్థాపించబడి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సంత్ నిరంకారీ విశాఖజిల్లా అధ్యక్షులు మిరిపురి ప్రేమ్‌జీ, సత్యనారాయణరాజు, జి.రాము, వాడాపాలెం పిఇటి మాధవరావు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సి.జి.ఆర్.ఎఫ్ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు

విశాఖపట్నం : సిజిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్‌పర్సన్ దుంపల ధర్మారావు, రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి వారు తెలిపారు. ఉదయం 10:30 గం.ల నుండి 01:30 గం. వరకు వినియోగదారుల అవగాహన సదస్సును నిర్వహి స్తామని, విచారణలో వినియోగదారుల నుండి ఫిర్యాదులు స్వీక రించి సమస్యలు పరిష్కారానికి తగు సూచనలు ఇవ్వడం జరగు తుందని మరియు విద్యుత్ సరఫరాలో వచ్చే అంతరాయములు, విద్యుత్ హెచ్చు తగ్గులు, మీటరు మరియు విద్యుత్ బిల్ మొదలైన సమస్యల పరిష్కారానికి సంబందించిన సమస్యలు కొరకు వినియోగదారులు ఫిర్యాదు చేసుకొనవచ్చని తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి తేది.27.08.2019 (మంగళవారం) డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ /ఆపరేషన్/ఎ.పి.ఇ.పి.డి.సి.యల్/కోటబొమ్మాళి సబ్ డివిజన్ వారి కార్యాలయం నందు సి.జి.ఆర్.ఎఫ్. ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహిస్తు న్నామని వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్ పర్సన్ శ్రీ దుంపల ధర్మారావు గారు, రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి వారు తెలిపారు. ఉదయం 10.30 గం.ల నుండి 01:30 గం. వరకు వినియోగదారుల అవగాహన సదస్సును నిర్వహిస్తామని, విచారణలో వినియోగదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు పరిష్కారానికి తగు సూచనలు ఇవ్వడం జరగుతుందని మరియు విద్యుత్ సరఫరాలో వచ్చే అంతరాయ ములు, విద్యుత్ హెచ్చు తగ్గులు, మీటరు మరియు విద్యుత్ బిల్ మొదలైన సమస్యల పరిష్కారానికి సంబందించిన సమస్యలు కొరకు వినియోగదారులు ఫిర్యాదు చేసుకొనవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ (జిల్లా విశ్రాంత న్యాయమూర్తి) దుంపల ధర్మారావు ఫోరం సభ్యులైన కె.బాలాజీ, పి.వి.రమణారావు పి.బాలాజీ ప్రసాద్ పాల్గొంటారని తెలియజేశారు.

**పాస్ పోర్ట్ పడిపోయినది**

జి క్రియ నగర్ కి చెందిన అన్నవరపు క్రిష్ణ నవదధీర్ సన్నాఫ్ లక్ష్మీనారాయణ కి చెందిన పాస్ పోర్టు జిరాక్స్ తీయించందుకు జిక్రియ నగర్ నుండి యానం మినీ సివిల్ స్టేషన్ వద్దకు వస్తుండగా మార్గంమధ్యలో అన్నవరపు కృష్ణ నవధీర్ కి సంబంధించిన ఒరిజినల్ పాస్ పోర్ట్ నెంబర్ G 2863874 గల పాస్ పోర్టు పడిపోయింది దొరికిన వారు ఈ అడ్రస్ కి అందజేయగలరు.

From : Krishna Navadheer Annavarapu
S/o Laxmi Narayana Annavarapu
Dr No 8-1-026, Zikriya Nagar,
1st Cross Road, Yanam 533 464
+91 8977888010
navadheer@gmail.com

## పారదర్శకంగా సచివాలయ పోస్టుల భర్తీ మంత్రి ధర్మాన కృష్ణదాస్

శ్రీకాకుళం : రాష్ట్రంలో గ్రామ సచివాలయాల పోస్టులను పార దర్శకంగా భర్తీ చేయ నున్నట్లు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. స్థానిక బాపూజీ కళా మంది రంలో ఉపాధి జ్యోతి వెబ్‌సైట్ ప్రారం భించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ పోస్టులు ప్రతిభ ఆధారంగా భర్తీ చేస్తామని, ఏపీపీఎస్సీ అందించిన ప్రశ్నాపత్రం ఓంఎం ఆర్ షీటులో పరీక్షలు నిర్వహి స్తున్నట్లు చెప్పారు.

## అప్పన్న కొండవాలులో వివిధ రకాల ఫల పుష్పాల తోటలు పెంపకం



సింహాచలం : శ్రీ సింహాద్రి నాధుని కృష్ణాపురం గోశాలలో అప్పన్న కొండవాలు ప్రాంతంలో సుమారు 40 ఎకరాలలో సంపంగి పనస మామిడి కొబ్బరి తోటలు పెంచడానికి అధికారులు భూమి ధున్ని సిద్ధంచేసారు శనివారం నాడు ఆలయ ఈఓ ఎం.వెంకటేశ్వరరావు స్థలాన్ని పరిశీలించి గోశాల ఇంఛార్జి హరిరాజు ఏఈకి అవసరమగు ఆదేశాలు చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలి



అచ్యుతాపురం : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలును అందజేయాల్సిన బాధ్యత వాలంటీర్ల దేనని తహశీల్దార్ టి.నారాయణరావు, ఎంపీడీఓ సిహెచ్ నిర్మలా దేవి అన్నారు. శనివారం మండల కేంద్రమైన అచ్యుతా పురంలో గ్రామ వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీఓ పాల్గొని మాట్లాడారు. గ్రామ వాలంటీర్లు తమకు కేటా యించిన 50 ఇల్లులకు ప్రభుత్వ పథకాలు అందేలా అంకిత భావంతో పనిచేయాలన్నారు.

## చినుకు పడితే చెరువే

అచ్యుతాపురం : మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడక ప్రధాన రహదారి కొద్దిపాటి వర్షంతో చేపల చెరువుల మారింది. వర్షం పడితే చాలు నీరు పోయే మార్గం లేక మోకాలు లోతు వరకు వర్షం నీటితో నిండిపోతుంది. నీరు నిల్వ ,వాహనాలు రాకపోకలతో మురుగునీరులా మారి దుర్గంధం వెదజల్లుతుంది . చుట్టు ప్రక్కల ఉన్నవారు , వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు వేసి డ్రైనేజి వ్యవస్థను గురించి పట్టించు కోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికైన అధి కారులు స్పందించి మురుగునీరు పోయేలా చర్యలు తీసు కోవాలని, ప్రభుత్వాలు మారిన పూడిమడక పరిస్థితి మారదా అని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

### యువతను సరైన మార్గంలో నడిపించడమే

## కాప్‌రాక్స్ లక్ష్యం

### 46 మంది కాపు పేద విద్యార్థులకు మూడు లక్షల పంపిణీ



విశాఖపట్నం : విశాఖలోని కాప్స్ రాక్స్, యంగ్ ఇండియన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాపు పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ద్వారకానగర్ లోని ఏఎన్నార్ షాపింగ్ మాల్ పైన పెద్దిరెడ్డి శివ భాస్కర్ సారథ్యంలో ఎన్ శ్రీనివాసరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అతిధులు అడబాల పాండురంగారావు, ఆకుల చంద్రశేఖర్, సంకు వెంకటేశ్వరావు, పివి సురేష్, తోట రామానుజేయ , డాక్టర్ కర్రి స్వామి, పొట్టి మూర్తి, కర్రీ వెంకటరమణ, శేషగిరిరావు తదితరులు మాట్లాడుతూ యువత కు దిశానిర్దేశం చేసి అభివృద్ధి వైపు సరైన మార్గం లో నడిపంచడమే కాప్ రాక్స్ లక్ష్యం అని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాలో పేద విద్యార్థులైన ప్రతిభవంతులకు 45 లక్షల రూపాయాలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. విశాఖలో ఎడ్యుకేషన్ చార్టీ నిర్వహించడం ఇది మూడోసారి అని చెప్పారు ప్రతి విద్యార్థి మంచి ప్రతిభతో చదువుతూ ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారు విద్యార్థులకు చెక్కులు పంపిణి చేశారు. 46 మంది విద్యార్దులకు మూడు లక్షల రూపాయలు పైగా పంపిణి చేశారు కార్యక్రమంలో విశాఖ జిల్లాకు చెందిన కాప్స్ రాక్స్ ప్రతినిధులు నవీన్, పోటు మహేష్, ఆకుల రామకృష్ణ, రాఘవరావు, బత్తుల చిరంజీవి , ప్రగాఢ నాగేశ్వరావు, కాపు రాక్స్ మహిళా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పరిమిళించిన మానవత్వం

కాగా ప్రతిభా అవార్డు అందుకోవడానికి వచ్చిన బాలుడిని చూసి అందరూ మానవతాన్ని చాటుకున్నారు అనారోగ్యంతో బాధపడు తున్న విషయం తెలియడంతో సంకు వేంకేటేశ్వరావు ముందుకు వచ్చి 4వేలు రూపాయలు అందించడంతో అడబాల పాండు రంగారావు 10వేలు, హరి ఐదు వేలు అందించడంతో మిగిలిన అందరూ అప్పటికపుడు స్పందించి తమకు తోచిన విరా ళాన్ని అందించడంతో 50 వేల రూపాయలు చేరుకుంది. బాలుడు వైద్యాన్ని కి సహాయసహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

# జర్నలిస్టుల శిక్షణా తరగతులు ప్రారంభం



మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షులు మెఫి ట్రస్టీ దేవులపల్లి అమర్

నర్సీపట్నం : మీడియా ఎడ్యుకేషన్ పౌండేషన్ ఇండియా(మెఫి), ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపియు డబ్ల్యూజె) ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో జర్నలిస్టుల శిక్షణా తరగతులు ప్రారం భించారు. ఈ శిక్షణకు మీడియా ఎడ్యుకేషన్ పౌండే షన్ ఇండియా అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహిం చారు. ఈ కార్య క్రమంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు, జాతీయ అధ్యక్షులు మెఫి ట్రస్టీ దేవులపల్లి అమర్ ఏపియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి. సుబ్బా రావు, ఏపియుడబ్ల్యూజె ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్‌లు జర్నలిస్టులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజేయూ, యన్ఇసి నల్లి ధర్మారావు, ఏపియు డబ్ల్యూజె ఉపాధ్యక్షులు పసుపులేటి రాము, ఏపియూడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మద్దాల రాంబాబు, ఏపియుడబ్ల్యూజె జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మెంబరు కోరాడ చంద్రరావు, ఏపియు డబ్ల్యూజె సీనియర్ జర్నలిస్టు కె.రామకృష్ణ, మీడియా విశ్లేషకులు నాగసూరి వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్టు బిఎన్.రామకృష్ణ, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అలపాటి సురేష్‌కుమార్, ఏపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు సిహెచ్‌బిఎల్.స్వామి, కార్య దర్శి పి.జోగినాయుడు, ఏపిఇఎంజెఇ జిల్లా అధ్యక్షులు చింతల కిషోర్, జిల్లా సెక్రటరీ ఎన్.వనరాజు, నర్సీపట్నం ప్రెస్‌క్లబ్ అధ్య క్షులు ఎం.రాజు, కార్యదర్శి ఏడి.బాబు, డివిజన్‌లోని పాత్రి కేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రాందీ షాపుల్లో గీత కులస్తులకు ఉపాధి కల్పించాలి

రోలుగుంట : రాష్ట్ర ప్రభుత్వం బ్రాందీ షాపుల్లో గీత ఉప కులస్థుల నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కల్లుగీత సంఘం ఉప కులాల రాష్ట్ర అధ్యక్షులు ఒనుం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన కల్లు గీత కులస్థులకు పింఛన్ 350 జిఒ ప్రకారం అర్హులైన అందరికి రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అక్టోబర్ 2వ తేదీన ఇచ్చిన పింఛన్ ఒంటరి మహిళలు, వృత్తి సమయంలో వికలాంగులైన వారికి పింఛన్ ఇవ్వాలన్నారు. తాటి, ఆహార ఉత్పత్తుల పరిశ్రమ, నీరా ఆహార ఉత్పత్తులు తాటి బెల్లం, తాటి పంచదార పరిశ్రమలు తక్షణమే ప్రతీ నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని కోరారు. కల్లుగీత వృత్తి వర్షాకాలం సమయంలో 7, 8, 9, 10 నెలలో వృత్తి పోతుందని, కావున చేనేత, మత్స్యకారులు మాదిరిగా పరిహారం ఇవ్వాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి అందరికీ రుణాలు విజయవాడలో ఏర్పాటు చేసి బిసి బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని కోరారు. గతంలో రద్దు చేసిన ఎక్స్‌గ్రేషియా కల్లు గీత వృత్తి సమయంలో ప్రమాదం జరిగిన వారి కుటుంబానికి అంగవైకల్యం చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా రూ.5లక్షల నుండి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. పరిశ్రమల వలన నష్టపోయిన వృత్తిదారులకు జిఒ నెంబరు 68 ప్రకారం పునరావాసం ప్యాకేజీ 25వేల నుండి 5లక్షల వరకు పెంచి చట్టంలో మార్పు చేయాలన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో చేపలు వేట, చేపల అమ్మడం చేస్తారని, 2012 వరకు మత్స్యకార జాబితా ఉండేది ఇప్పుడు మళ్లీ మత్స్యకారుల జాబితాలో శెట్టి బలిజ, యాత, శ్రీశైయన కులాలను చేర్చాలన్నారు.

బీసీ అట్రాసిటీ చట్టం చేయాలన్నారు. అగ్రకులాల దాడులకు రక్షణగా ఉండాలని, బిసి అందరికి కేంద్ర ప్రభుత్వం బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి వర్గీకరణ విభజన జరిగే విధానం చట్టంలో మార్పు చేయాలని, ఎంబిసి జాబితాలో యాత కులం ఉంది కాబట్టి ఎంబిసి కార్పొ రేషన్ చైర్మన్ పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు

# ఆదాయపు పన్ను చెల్లింపుపై అవగాహన సదస్సు




భీమునిపట్నం : ఆదాయపు పన్ను చెల్లింపు పన్ను ఆగస్ట్ 31వ తారీఖు లోగా చెల్లించి వారి యొక్క రిటర్న్ దాఖలు చేయాలని ఆదాయపు పన్ను శాఖ అసిస్టెంట్ కమీష నర్ డి. వెంకటేశ్వర రావు వర్తకు లను, చిరు వ్యాపారులను కోరారు. స్థానిక వాసవి కల్యాణ మండపంలో వర్తకు లకు బంగారు వ్యాపారులకు, చిరు వ్యాపారులకు అవ గాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా తమ యొక్క ఆదా యాన్ని తెలియజేస్తూ రిటర్న్ దాఖలు చేయాలని ఇదివరకు లాగా కాకుండా ఇప్పుడు ఆదాయపు పన్ను చెల్లించడం, రిటర్న్ దాఖలు చేయడం చాలా సులభ తరంగా మారిందని కేవలం ఐదు నిము షాలలో ఆన్ లైన్ లో చెల్లించవచ్చని తెలిపారు.ఆదాయపు పన్ను చెల్లిం చడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని బ్యాంక్ నుండి ఋణాలు పొందాలన్నా, విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోనులు పొందాలన్నా, విదేశాలకు వెళ్ళాలన్నా రిటర్న్ ఎంతో ఉప యోగకరమని చెప్పారు. అలాగే అధికంగా ఆదాయపు పన్ను చెల్లిం చిన వారు వారి యొక్క లాభ నష్టాలను సక్రమంగా చూపించడం ద్వారా తిరిగి తాము అధికంగా కట్టిన పన్నును వెనక్కి రప్పించు కోవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐదవవార్డు ఆదాయపు పన్ను అధికారిణి లలిత కుమారి, అధికారులు అభియాన్, పి. మీసాయో, రమణా చలం, మరియు బులియన్ మర్చంట్ అసో సియేషన్ అధ్యక్షుడు గుగ్గిల కృష్ణ శాస్త్రి, వర్తక సంఘం కార్య దర్శి తాతాజీ, చిరు వ్యాపారులు, వర్తక సంఘం సభ్యులు, బంగారు వ్యాపారులు పాల్గొన్నారు.

# 35వ వార్డు సంతోష్ నగర్‌లో సమస్యని పరిష్కరించాలి : సీపీయం



విశాఖపట్నం : విశాఖ 35వ వార్డు, సంతోష్‌నగర్‌లో ప్రభుత్వం 22-ఎ లో చేర్చిన స్థలం వివరాలు, కాలనీ సరిహద్దులు, అక్కడ స్థలాలు కొనుక్కుని నివసిస్తున్న వారి ఇంటి ధృవీకరణ పత్రాలను శనివారం నాడు అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ULC) అధికారులు పరిశీలిం చారు. సంతోష్ నగర్ కాలనీ ఉన్న 22ఎ సమస్యని వెంటనే వెంటనే పరిష్కరించాలని CPM అక్కయ్య పాలెం జోన్ కమిటీ, సంతోష్ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 19 వ తేదీన స్పందన కార్యక్రమంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దానికి స్పందిస్తూ శనివారం యుఎల్‌సి అధికారులు కాలనీ లో పర్యటించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జూవీ అక్కయ్యపాలెం జోన్ సీనియర్ నాయకులు కుమార్, వీ. ప్రదీప్ కుమార్, మాధవి, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు వై.ధర్మారావు, అర్జునరావు, ఆనందరావు, పద్మ, కోటి, అప్పారావు, రాజు, కాలిషా, పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొని తమ ఆధారాలను అధికారులకు చూపించారు. ఈ సందర్భం గా జూవీ నాయకులు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా సంతోష్ నగర్ వాసులు తమ కష్టార్జితం తో స్థలాలు కొనుక్కుని, బ్యాంకు, పోర్ట్, ౹ాxజ వంటి ప్రభుత్వ సంస్థల నుండి రుణాలు తీసుకుని ఇళ్ళు నిర్మించుకుని, జివియంసికి అన్ని రకాల పన్నులు కడుతూ జీవిస్తున్నారని, వీరిని ప్రభుత్వం ఆక్రమణ దారులుగా పేర్కొంటూ, ఈ ప్రాంతాన్ని 22ఎ క్రింద చేర్చి, 2016 నుండి ఈ ప్రాంతంలో రిజిస్ట్రేషన్లు ఆపివేసారని అన్నారు. ఇల్లు అమ్ముదామన్నా, పిల్లల పేరున మారుద్దామన్నా, కొనుక్కుందామన్నా రిజిస్ట్రేషన్లకు అవకాశం లేక అక్కడ ప్రజానీకం చాల ఇబ్బందులు పడుతున్నారని, అనేక వ్యయ ప్రయాసలకోర్చి స్థలాలు కొనుక్కున్న వారిని మరల డబ్బులు కట్టమని అడగడం దుర్మార్గమని, నిజమైన హక్కుదారులనుండి మరల డబ్బులు తీసుకుని ఖజానాలు నింపుకోవాలని చూస్తున్నాయని తెలిపారు. ఈ విషయం పై అనేక సార్లు అధికారులను, మీూా లను కలిసినా ఉపయోగం లేకుండా పోయిందని, గత ఎన్నికలముందు 22 ా సమస్య పరిష్కరిస్తామని చెప్పి హడావిడి చేసినా, ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని. విశాఖ నగరంలో అనేక ప్రాంతాలలో 22ా సమస్య ఉందని, కనుక సమస్య పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దేశరక్షణ కోసం ఎన్‌సిసిలో శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలి



విశాఖపట్నం : స్థానిక డా.లంక పల్లి బుల్లయ్య కళాశాలకు చెందిన 6వఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సిసి విద్యార్థి, (2010-11) లెఫ్టి నెంట్ డి. కిషోర్ కుమార్ రెడ్డి బి.టెక్. అనం తరం స్టాఫ్ సెలక్షన్ బోర్డ్ (ఎస్-ఎస్‌బి)లో ఎన్నిక అయి ప్రస్తుతం ఇండియన్ ఆర్మీ, 18 సిఖ్లే రెజి మెంట్‌లో లెఫ్టినెంట్ బాధ్యత నిర్వ హిస్తూ, తమ రెజి మెంట్ నుండి కార్గిల్‌కు ట్రాన్స్ఫర్ అయిన సంద ర్భంలో తాను ఎన్‌సిసి క్యాడెట్‌గా శిక్షణ పొందిన కళాశాలకు వచ్చి ప్రస్తుత ఎన్‌సిసి విద్యార్థులను ఉద్దేశించి దేశరక్షణకోసం ఎన్‌సిసి లో శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలి అని, చేసిన తప్పుల్ని సవరించు కొంటూ, సాటివారిని గౌరవించాలని, విద్యార్థి దశలో ఎన్‌సిసిలో చేరి కేవలం క్యాంప్‌లకు వెళ్ళడం, సర్టిఫికెట్ ను పొంద డం పరిపాటి అయనా తల్లి తండ్రులతో సంప్రదించి ఎస్ ఎస్ బి ద్వారా భారత సైన్యంలో అధికారిగా చేరడానికి సంకల్పం చేసుకోండి అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.ఎస్.కె చక్రవర్తి, డీన్ యూజి కోర్సెస్, రియాజ్ మహమ్మద్ 6వ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఫ్లైయింగ్ ఆఫీసర్ డా.బి.ఆర్.ఎస్.లక్ష్మణరెడ్డి ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్న ఈ సమావేశంలో మీడియా కోఆర్డినేటర్ పిళ్ళా రమణ మూర్తి అతిధిని పరిచయం చేశారు.

# తక్కువ ఫీజులతో విలువలతో కూడిన విద్యను అందించడమే మా ధ్యేయం



విశాఖపట్నం : స్థానిక డా.లంకపల్లి జూనియర్ కళాశాలలో బ్లాక్8లో తల్లితండ్రులతో సమావేశం జరిగింది. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి. కామేశ్వరరావు వారి నివేదికలో 1978లో ప్రారం భమైన ఈ జూనియర్ కళాశాల 41 వసంతాలు పూర్తి చేసుకున్నదని, తక్కువ ఫీజులతో విలువలతో కూడిన విద్యను అందించడమే కాకుండా ఎన్‌సిసి, మరియు క్రీడా రంగంలో కూడా ఉత్తమ విద్యా ర్థులను తీర్చిదిద్దడంలో అధ్యాపకుల కృషిని, కళాశాల యాజ మాన్యం వారు అందిస్తున్న సహకారం ప్రస్తావిస్తూ ఈ సంవ త్సరం ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతున్న 131 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలను కళాశాల సెక్రటరీ కరస్పాం డెంట్ డా.జి.మధుకుమార్ కేటాయించారు అని చెప్పారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇంటర్మీడియట్ బోర్డు రీజినల్ జాయింట్ డైరెక్టర్ టి. నగేష్‌కుమార్ మాట్లాడుతూ నగరంలో ఎన్నో కళాశాల లు ఉన్నా క్రమశిక్షణ, వ్యక్తిగత పరిశీలన, గత 35 సంవత్సరాల అనుభవంగల అంకిత భావం తో అధ్యా పన చేసే అధ్యాపకులు ఈ కళాశాలలో తన కుమారుడు కూడా చదువు తున్నాడు అని, విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి అహర్నిశలు శ్రమిస్తున్న అధ్యాప కులకు, తగిన సహకారం, ప్రోత్సాహం ఇస్తున్న కళాశాల యాజమాన్యం వారికి కృత జ్ఞతలు తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసినా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా.జి.మధుకుమార్ మాట్లాడుతూ మాపై నమ్మ కంతో తమ పిల్లలను కళాశాలలో చేర్చిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలు పుతూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం కల్పిం చేందుకు వీలుగా కళాశాలలో చేరిన క్రీడాకారులకు ఫీజు మినహాయింపు, ఉత్తమ శిక్షణ ఇవ్వడం తోబాటు విద్యాబోధన చేస్తున్నామని, సాధారణంగా ఏ అధ్యాపకుడైనా వారానికి 24 గంటలు బోధనచేస్తారని, కాని మా కళాశాల అధ్యాపకులు వారా నికి 30గంటలు పనిచేయడం వృత్తి ఎడల వారికి గల నిబద్ధత, అంకిత భావం ప్రధాన మని, తల్లి తండ్రుల కరతాళ ధ్వనులమధ్య తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల సీనియర్ అధ్యాపకులు ఐన నిర్మలగారు, సోమేశ్వర రెడ్డి, బాలాజీ కూడా మాట్లాడారు. అనంతరం కళాశాల యాజమాన్యం తరపున ప్రతిభా పురస్కారం కింద 131 మందికి ఉపకార వేతనాలను డా.జి.మధుకుమార్, టి.నగేష్‌కుమార్, డైరెక్టర్ డా.కె.సత్యనారాయణ అంద జేశారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ముగిసిన

# ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు



యానాం : యానాంలోని విద్యాశాఖ పరిధిలో అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో బి.ఆర్.సి ట్రైనింగ్ హాలు నందు శిక్షణ తరగతులు శనివారంతో ముగిసాయి. సోమవారం నుండి ఆరు రోజుల పాటు మూడు విడతలుగా జరిగిన ఈ శిక్షణ తరగతులను ప్రాంతీయ పరిపాలనాధికారి సివరాజ్ మీనా, ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాద్, సర్వ శిక్షా అభియాన్ అసిస్టెంట్ డిస్ట్రిక్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ కమిడి ప్రభాకర్లు ప్రారంభించారు. ఈ కార్యశాల ముగింపు సందర్భంగా ప్రాంతీయ పరిపాలనాధికారి మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో మారుతున్న సాంకేతికత అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని మరియు ఈ కార్యశాలకు రిసోర్స్ పర్సన్లు ను తూర్పుగోదావరి జిల్లా నుండి పంపించినందుకు గాను తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. అబ్రాహం గార్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ శిక్షణా తరగతులకు సుమారు 150 మంది వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ శిక్షణా తరగతులకు ఆంధ్రప్రదేశ్ కు చెందిన స్టేట్ రిసోర్స్ పర్సన్స్ ఆర్. జగపతి, (ఆంగ్లం), ఆర్. వెంకటేశ్వరరావు (హిందీ), సిహెచ్. సూర్యనారాయణ శర్మ (తెలుగు), కె.వి. కృష్ణారెడ్డి (సోషల్), టిస్ వి.ఎస్ సూర్యనారాయణ మూర్తి (లెక్కలు), బి.ఎస్.ఎన్. మూర్తి, కె. బాలకృష్ణ (సైన్స్) వ్యవహరించారు. ఈ వర్క్షాప్లో నిరంతర సమగ్ర మూల్యాంకనం, 10వ తరగతి నూతన పరీక్షా విధానాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సర్వశిక్షాఅభియాన్ సిబ్బంది పువ్వల రాజారామ్మోహనరావు, పిల్లి రుద్రరామగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం బార్ అసోసియేషన్ తీర్మానం, బాలల విజయం



విశాఖపట్నం : ఇటీవల ఆనందపురం మండలం పెద్దిపాలెంలో బాలికలపై లైంగిక ఆరోపణలు ఎదు ర్కొంటున్న ఇద్దరు పాఠశాల ఉపాధ్యాయుల తరపున వాదించేందుకు విశాఖపట్నం బార్ అసోసియేషన్ నిరాకరిస్తూ తీర్మానం చేయడం బాలల విజయంగా భావిస్తున్నామని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు శీతారాం అన్నారు. ఈ తీర్మానం రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఓ దిక్సూచిగా భావిస్తున్నామన్నారు. బాలికలపై దాడిని వివరిస్తూ వచ్చిన వివిధ పత్రికా క్లిప్పింగ్‌లతో పాటు ఫోరం నిజ నిర్ధారణ కమిటీ రూపొందించిన నివేదికను, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.మహేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి అక్కరమాన కొండబాబు, ట్రెజరర్ కొండబాబులకు ఫోరం సభ్యులు నివేదించడమే కాకుండా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి మానవతా దృక్పధం, పిల్లల భయాందోళనకు తావు లేకుండా న్యాయ సహాయం అందకుండా విశాఖ బార్ అసోసియేషన్ పాలకవర్గం సహకరించాలని ఫోరం సభ్యులు అభ్యర్ధించారు. దీనికి స్పందించిన బార్ అసోసియేషన్ తీసుకున్న తీర్మానం కాపీని గురువారం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాంకు, జి.ఎం.రెడ్డి, అక్కరమాని కొండలరావు, సంతోష్‌కుమార్, ఎస్.మీనాకుమారిలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా సైకియాట్రిక్ విభాగం అధ్యక్షుడు డా.బి.రమేష్‌బాబు, పి.రాజారావు, బి.శకుంతల, జి.వి.కుమార్, పి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ వీధిలో ఘనంగా అన్నసామారాధన



గాజువాక: శ్రీకృష్ణజన్మాష్టమి సంధర్భంగా విజ్ఞాణమండలి యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్కాపురం యాదవవీధిలో శనివారం ఘనంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జీవీయంసీ 49వ వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జిసోమేష్, వైకాపా నాయకులు డిఎస్ఎన్ పాల్గొని ప్రారంభించారు.

ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దైవచింతనతో ప్రతీ ఒక్కరూ మెలగాలనీ, దైవకార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. సంఘం అధ్యక్షులు వాకాడ వాసు మాట్లాడుతూ ప్రతీ ఏడాది శ్రీకృష్ణజన్మాష్టమి సంధర్భంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆదివారం అనుపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుపు కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు నూనెలశ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నూనెలకృష్ణ, సభ్యులు ఉరుకూటి పెంటా, ఉరుకూటి అచ్చుతరావు, సంఘం మాజీ అధ్యక్షులు నూనెల సన్యాసిరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.






# గిరిజనులకు ఆరోగ్య అవగాహన సదస్సులు

## పాడేరు మెడికల్ కాలేజికి త్వరలో శంఖు స్థాపన

## జాతీయ రహదారిపై ట్రామా కేర్ సెంటర్

## ఉపముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్






















విశాఖపట్నం: నిరు పేదలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని, ఉపముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ తెలిపారు. శనివారం నాడు విశాఖపట్నం జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పని తీరుపై శాఖ ఉన్నతాధికారులు, డాక్టర్లు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులతో జిల్లా పరిషత్ సమావేశమందిరంలో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన గిరిజన ప్రాంతంలో వైద్య ఆరోగ్య సేవలపై త్వరలో పాడేరులో సమీక్ష నిర్వహించనున్నామని, ఏజెన్సీలో పని చేసే డాక్టర్లకు అదనపు ప్రోత్సాహకాలను చెల్లిస్తామని, పాడేరు జిల్లా ఆసుపత్రిలో పూర్తి స్థాయి సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. త్వరలో పాడేరుకు మంజూరైన మెడికల్ కాలేజీకి రాష్ట్రముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శంఖుస్థాపన చేయనున్నారని తెలిపారు. జాతీయ రహదారిపై ప్రమాదాల బాధితులకు అత్యవసర వైద్య సేవలు అందించడానికి ట్రామా సెంటర్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనపు భవనాలు, వసతులు కల్పించడానికి దాతలు ముందుకు వస్తే ఆయా నిర్మాణాలకు వారి పేరు పెడతామని తెలిపారు. గిరిజన ప్రాంతంలో ప్రజలకు వచ్చే వ్యాధులపై తీసుకోవల్సిన వైద్య చికిత్స ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలపై అవగాహన కల్పించడానికి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. అనకాపల్లిలో నర్సింగ్ కాలేజి ఏర్పాటు ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు. ప్రస్తుతం పని చేస్తున్న రెండవ ఎ ఎన్ ఎం లలో ఒక్కరిని కూడా తొలగించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని అపోహలకు లోనుకావద్దని ఆయన తెలిపారు. ఆరోగ్య రంగంలో సంస్కరణలకు నియమించిన అధ్యయన కమిటి సూచనలను అనుసరించి పెద్ద ఎత్తున మార్పులను తీసుకు రానున్నట్లు ఆయన తెలిపారు.

మున్సిపల్ శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని సామాన్యులకు ఈ రంగాల ద్వారా అన్ని విధాలుగా మేలు చేకూర్చే విధంగా యంత్రాంగం పని చేయనున్నదని తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఎం ఎం ఆర్ రేటును తగ్గించాలని తెలిపారు. డాక్టర్లు, సిబ్బంది అంకిత భావంతో పని చేస్తున్నారని, వారికి ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖనగరంలో శానిటేషన్ మెరుగుపరచాలని సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని జిల్లా యంత్రాంగం సమస్యల నివారణకు దృష్టిసారించాలని తెలిపారు. స్మార్ట్ సిటి నిధులతో పాఠశాల విద్యార్థులకు వ్యాధుల నివారణకై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని జి.వి.ఎం.సికి సూచించారు.

పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో వైద్య సేవలపై ప్రస్తుతం వ్యవస్థ లో ఉన్న లోపాలను సరిదిద్ది మెరుగైన సేవలు అందించాలని కోరారు. పి. హెచ్ సి లలో ఎక్విప్ మెంట్ సమకూర్చాలని, అంబులెన్స్ లకు డ్రైవరును నియమించి ఇంధన సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఫార్మాసిస్టులు, ఎం పి హెచ్ డబ్ల్యు లను నియమించాలని కోరారు. కె.జి. హెచ్ అభివృద్ధికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పాముల పుష్ప శ్రీ వాణి మాట్లాడుతూ గిరిజనల అవగాహన లోపం, వైద్య సిబ్బంది కొరత, రవాణా సౌకర్యాలు లేమి కారణంగా ఏజెన్సీలో అత్యధిక ప్రసవాలు ఇళ్లళ్లలో జరుగుచున్నయని దానికి కారణంగా ఎం ఎం ఆర్ రేటు ఎక్కువగా ఉన్నదని తెలిపారు. గిరిజన గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ చెకప్, వైద్య పరీక్షలు చేయించుకోవడం మూలంగా కలిగే లాబాలపై ఆయా కుటుంబాలకు అవగాహన కలిగించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీల ను ఆస్పత్రికి తీసుకు రావడానికి ఇస్తున్న ప్రోత్సాహకాన్ని రూ 500 నుంచి రూ 1000కి పెంచే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలిపారు. డయాలసిస్ రోగులకు ఇచ్చినట్లే సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు కూడా పెన్షన్ ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. గిరిజన ప్రాంతంలోని అన్ని పాఠశాలలలో త్రాగునీటి కై ఆర్వో ప్లాంటులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ కె.జి. హెచ్ ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని అని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్యం విషమించిన తరువాత రోగులను కె.జి. హెచ్ కు తీసుకు వచ్చిన సందర్భాలలో రోగుల మరణకారణంగా వైద్యులు సిబ్బందిపై దురసుగా ప్రవర్తించడం శోచనీయమని తెలిపారు. డాక్టర్లకు రక్షణ కల్పించే వాతావరణం ఉండాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం దృష్ణ సారించి కె.జి. హెచ్ ను అభివృద్ధి చేయడం మంచి పరిణామమని తెలిపారు. విక్టోరియా ఆసుపత్రి నిరు పేదలకు, మధ్యతరగతి వారికి ప్రసూతి సేవలు అందించడంలో ప్రఖ్యాతి పొందిందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు జి.మాధవి, డాక్టర్ సత్యవతి, ఎం వి వి సత్యనారాయణ, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి , కరణం ధర్మశ్రీ, శెట్టి ఫల్గుణ, కె.భాగ్యలక్ష్మి, జి.అమర్ నాథ్ , ఎ .అదీప్ రాజ్, యు వి రమణమూర్తి, జి.బాబురావు, ఉమాశంకర గణేష్, లు ప్రసంగించి పలు సలహాలు, సూచనలను ఇచ్చారు. ఇంకా వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు , జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ , జి.వి.ఎం సి కమిషనర్ జి.సృజన, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డి కె బాలాజీ, ఇతర జిల్లా అధికారులు, డాక్టర్లు ప్రసంగించారు.

# ఏయూ విద్యార్థులకు జాతీయ పురస్కారాలు

**ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డులకు ఎంపిక విద్యార్థులను అభినందించిన ఏయూ వీసీ ప్రసాద రెడ్డి**



ఆంధ్రవిశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం వలంటీర్లకు జాతీయ పురస్కారాలు లభించాయి. ఏయూ ఆర్ట్స్ కళాశాలకు చెందిన విద్యార్థులు కె.జగదీశ్వరి, బి.మహేంద్రనాథ్‌లు రాష్ట్రపతి అవార్డులకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ విద్యార్థులను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. విద్యార్థులు తమ కార్యక్రమాలతో జాతీయ స్థాయిలో రాణించడం మంచి పరిణామమన్నారు. అరుదైన అవకాశాన్ని పొందడం విద్యార్థులకు ఎంతో ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు ఏయూకు అంబాసిడర్లుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులను అందుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. విద్యార్థులు సాధించే ప్రగతి, అవార్డులు వర్సిటీ ఖ్యాతిని ఇనుమడింపచేస్తాయన్నారు. ప్రతీ సంవత్సరం జాతీయ స్థాయిలో ఏయూ జాతీయ సేవా పథకం యూనిట్లు ప్రగతిని చూపడం మంచి పరిణామమన్నారు. ఏయూ జాతీయ సేవా పథకం సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ సెప్టెంబరు 24వ తేదీన న్యూడిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో విద్యార్థులు భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా పురస్కారాలను అందుకోవడం జరుగుతుందన్నారు.

# తక్షణమే సిబ్బందిని నియమించాలి

- ఆసుపత్రి అభివృద్ధికి రూ.100 కోట్లు
- నిమ్స్ తరహాలో అభివృద్ధి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని)



విశాఖలో విమ్స్‌ను సందర్శించిన ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని, బొత్స, అవంతి శ్రీనివాస్ తదితరులు విమ్స్‌కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్న ఆరోగ్య శాఖ మంత్రి

విశాఖపట్నం : విమ్స్ ఆసుపత్రికి అవసరమైన సిబ్బందిని తక్షణమే నియమించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖా మంత్రి ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. విమ్స్ ఆసుపత్రిని వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో రాష్ట్ర పురపాలిక, పరిపాలన మరియు పట్టణ అభివృద్ధి శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావులతో కలసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టి విమ్స్‌ను స్విమ్స్, నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. విమ్స్‌కు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వై.యస్. రాజశేఖర రెడ్డి హయాంలోనే శంకుస్థాపన చేయడమైనదని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి, సిబ్బంది జీతాలకు 100 కోట్ల రూపాయలు విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఆసుపత్రి అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విమ్స్ సంచాలకులు డా. సత్యవర ప్రసాద్ మంత్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్డిఎ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాసరావు, జిల్లాకు సంబంధించిన అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డా. బి.వి. సత్యవతి, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, కలెక్టర్ వి. వినయ్ చంద్, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గుడివాడ అమర్ నాథ్, అదీప్ రాజు, డి.ఎం.ఇ. డా. కె. బాబ్జి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# వరదలను ఎవరాపగలరు?



అమరావతి: ప్రకృతి సిద్ధంగా వచ్చే వరదలను ఎవరూ ఆపలేరని కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ సుజనాచౌదరి అన్నారు. సుజనాచౌదరిని రాజధాని ప్రాంత రైతులు కలిశారు. ఈ సందర్భంగా తమ పోరాటానికి అండగా ఉండాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా సుజనా మాట్లాడారు. వరదలు వచ్చాయని రాజధానిని మారుస్తామనడం సరికాదని హితవు పలికారు. రాజధాని ప్రాంతంపై జగన్ ఇప్పటి వరకు ఏమీ చెప్పలేదన్నారు. రాజధాని రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశంగా తెలిపారు. విజయసాయిరెడ్డి చెప్పిన దాంట్లో ఏ మాత్రం నిజం లేదని కొట్టిపారు. వైసీపీ నేతలు నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోవాల్సిన పనిలేదన్నారు. రాజకీయ కారణాలతోనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. అమరావతిలో తనకు ఎలాంటి భూములు లేవని స్పష్టం చేశారు. తనకు బినామీలుగా ఉండాల్సిన అవసరం ఎవరికీ లేదని వెల్లడించారు. రాజధాని రైతులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



# అరుణ్ జైట్లీకి నివాళులు...

- బహుముఖ ప్రజ్ఞాశాలి.. ప్రముఖ న్యాయవాది.. ఆర్థిక మంత్రి..
- పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ మాధవ్

విశాఖ సిటీ: మా అందరికి ప్రేరణ కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అరుణ్ జైట్లీ అకాల మరణం పార్టీకి పూడ్చలేని లోటు. 2019వ సంవత్సరంలో పార్టీకి సంబంధించిన నలుగురు ముఖ్య నేతలు అయిన అనంత్ కుమార్, మనోహర్ పారికర్, సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ పరమపదించడం పార్టీకి తిరుగులేని అగాధం. ఏబీవీపీ నుంచి వచ్చి అతి చిన్న వయసులోనే సొలిసిటేటర్ జనరల్‌గా పని చేసి దేశంలోనే ప్రముఖ న్యాయవాదిగా ఉంటూ దేశానికీ, పార్టీకి ఎనలేని సేవ చేసారు.

వాజపేయి ప్రభుత్వంలోనూ, నరేంద్ర మోడీ ప్రభుత్వంలోనూ, వివిధ శాఖలలో మంత్రిగా పనిచేసి ఆ శాఖలకే వన్నె తెచ్చారు. ఎమర్జెన్సీ వ్యతిరేకంగా, అవినీతి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి జైలుకు కూడా వెళ్లారు. బోఫోర్స్ స్కాం అవినీతి కుంభకోణాన్ని వెలికి తీయడంలో ప్రముఖ పాత్ర పోషించారు.

ఆర్థిక మంత్రిగా గత ఐదు సంవత్సరాలలో దేశాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టడం జరిగింది. బ్లాక్ మనీని అరికట్టడంలోనూ, డిమోనిటైజెషన్ చేయడంలోనూ, బ్యాంకింగ్ రంగాన్ని ప్రక్షాళన చేసి సామాన్యునికి అందుబాటులోకి తీసుకురావటం చారిత్రాత్మక జిఎస్‌టి లాంటి సరళీకృత, ఏకీకృత పన్ను విధానాన్ని తీసుకువచ్చి ప్రపంచంలోనే భారతదేశాన్ని ఆర్థిక శక్తిగా ఎదగడంలో గొప్ప కృషి చేసారు. ఆయన లేని లోటు పార్టీలో తీర్చలేనిది, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని వారు తెలిపారు.

# ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ ఫైనల్లో సింధు

## సెమీ ఫైనల్లో చైనాపై గెలుపు



బాసెల్ (స్విట్జర్లాండ్): ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఫైనల్‌కు చేరారు. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీ ఫైనల్ పోరులో సింధు 21-7, 21-14 తేడాతో చెన్ యుఫె (చైనా)పై గెలిచి తుది పోరుకు అర్హత సాధించారు. తొలి గేమ్‌ను అవలీలగా గెలిచిన సింధు.. రెండో గేమ్‌లో మాత్రం కాస్త శ్రమించి గేమ్‌తో పాటు ఫైనల్ బెర్తును ఖాయం చేసుకున్నారు. 40 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో సింధు ఏకపక్ష విజయం సాధించి శభాష్ అనిపించుకున్నారు. సుదీర్ఘ ర్యాలీలతో ఆకట్టుకున్న సింధు.. కచ్చితమైన ఎటాక్‌తో చెన్ యుఫెను ఆటాడుకున్నారు.

ఫలితంగా ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్‌లో సింధు వరుసగా మూడోసారి ఫైనల్‌కు చేరినట్లయ్యింది. అంతకుముందు సెమీస్‌కు చేరడంతోనే కనీసం కాంస్య పతకాన్ని ఖాయం చేసుకున్న సింధు.. ఈ చాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్‌లో అత్యధికంగా ఐదు పతకాలు నెగ్గిన రికార్డు చైనా ప్లేయర్ జాంగ్ నింగ్ (స్వర్ణం, 2 రజతాలు, 2 కాంస్యాలు) పేరిట ఉన్న రికార్డును సమం చేశారు. తాజా ప్రదర్శనతో సింధు రజతాన్ని ఖాతాలో వేసుకున్నారు. ఆదివారం జరగనున్న తుది పోరులో రచనాక్ ఇంతానాన్‌తో కానీ ఒకుహారాతో కానీ సింధు తలపడనున్నారు.

# పుదుచ్చేరిని శాంతియుతంగా ఉంచుతా

**నూతన డీజీపీ బాలజీ శ్రీవాత్సవా**



యానాం: కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి నూతన డీజీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ అధికారి బాలజీ శ్రీవాత్సవా పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటీఎంయుటె కెడార్కు చెందిన ఓ బాలజీ శ్రీవాత్సవా మిజోరం డీజీపీగా విధులు నిర్వహించి పుదుచ్చేరి డీజీపీగా నియమితులైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇరువురు పరస్పర కరచాలనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పుదుచ్చేరిని శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. యానాంకు సంబందించిన పలు అంశాలపై చర్చించారు.

# అప్పన్న గోశాలలో ఘనంగా శ్రీ క్రిష్ణాష్టమి వేడుకలు



సింహాచలం: శ్రీ సింహాద్రి అప్పన్న కృష్ణాపురం గోశాలలో శ్రీ క్రిష్ణాష్టమి వేడుకలు దేవస్థానం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో సింహాచలం దేవస్థానం ఈఓ ఎం. వెంకటేశ్వరరావు గోపుజలో పాల్గొనగా అర్చక స్వాములు విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజలో శ్రీ విష్ణు గోసేవ మండలి సభ్యులు పాడేశ్వర్ దాట్ల వర్మ ఇతర భక్తులు పాల్గొని గోవులకు పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యక్తిగత సహాయకులు పులి రామారావు ,ఏఈఓ రమణమూర్తి , గోశాల ఇంఛార్జి హరిరాజు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com